


18వ వసంతంలోకి..

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం | బాపట్ల

గురువారం 17 అక్టోబరు 2024

పేజీలు 8










# వర్ష బీభత్సం

- జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు
- పొంగి పొర్లుతున్న వాగులు, రోడ్లపై నిలిచిన వర్షపు నీరు
- కొత్తపట్నం సముద్ర తీరంలో ఎగిసి పడుతున్న అలలు
- నీట మునిగిన ఒంగోలు శివారుకాలనీలు
- పునరావాస కేంద్రాలకు ప్రజల తరలింపు
- నేడు కూడా విద్యా సంస్థలకు సెలవు
- ఒంగోలు, చదలవాడలో పర్యటించిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా
- తెగిన రామన్న చెరువుకట్ట, రోడ్లపైకి వరద నీరు
- డ్రోన్ కెమెరాతో వరద నీటిని పరిశీలించిన ఎస్పీ ఏఆర్ దామోదర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు నిల్వకుండా పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టడంతో పాటు ప్రజలకు తాగునీటికి, విద్యుత్‌కు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్, మేయర్ గంగాడ సుజాతతో కలిసి బుధవారం ఉదయం ఒంగోలు నగరంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. తొలుత జిల్లా కలెక్టర్ మదర్ థెరిస్సా కాలనీని సందర్శించి, నల్లవాగును, అక్కడ పరిస్థితులను పరిశీలించి ఆ ప్రాంత వాసులతో మాట్లాడటం జరిగింది. ఈ కాలనీలో వర్షం నీరు నిల్వకుండ అవసరమైన పూడికతీత పనులు చేపట్టాలని అలాగే విద్యుత్‌కు తాగునీటికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ బి.ఎస్ఆర్ కాలనీని పరిశీలించారు. జిల్లాలో మొత్తం 35 పునరావాస కేంద్రాలను గుర్తించడం జరిగిందని, ప్రస్తుతం ఒంగోలు, టంగుటూరు, కొత్తపట్నం, సింగరాయ కొండ మండలాలలో ఐదు పునరావాస కేంద్రాలను ఓపెన్ చేసి సుమారు 200



మంది ప్రజలకు షెల్టర్ ఇవ్వడం జరుగుచున్నదన్నారు. జిల్లాను రెడ్ జోన్‌గా ప్రకటించినందున జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. వరద ఉధృతి తగ్గేవరకు ఎవరినీ వెళ్ళనీవద్దని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట, కమిషనర్ వేంకటేశ్వరరావు, ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### చదలవాడ గ్రామం సందర్శన

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా బుధవారం నాగులుప్పలపాడు మండలం, చదలవాడ గ్రామాన్ని సందర్శించి, చదలవాడ చెరువుకు గండి పడి చదలవాడ గ్రామం వద్ద ముంపుకు గురైన ఒంగోలు-చీరాల జాతీయ రహదారిని పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన చెరువుకు గండి పడిన ప్రదేశంను ఇసుక బస్తాలతో నింపి చెరువు నీరు రహదారిపైకి రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. చెరువు పూర్తిగా ఆక్రమణకు గురైందని, అలాగే చెరువు కట్టను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని, భారీ వర్షాలు పడిన ప్రతిసారి ఇదే సమస్య వస్తున్నదని, శాశ్వత పరిష్కారం చూపాలని మిగతా 3లో

# జోరువానలో 'పల్లె పండుగ'

## ఒంగోలు మండలంలో ఉత్సాహంగా వారోత్సవాలు

## దశరాజుపల్లె, మండువారిపాలెంలో రూ.70 లక్షలతో అభివృద్ధి పనులు

## శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు మండలంలో జోరువానలో కూడా ఉత్సాహంగా పల్లె పండుగ వారోత్సవాలు జరుగుతున్నాయి. బుధవారం జరిగిన దశరాజుపల్లె, మండువారిపాలెం గ్రామంల్లో పల్లె పండుగ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు. గ్రామాల్లో రూ.70 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే దామచర్ల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిగతా 3లో





# కేంద్ర ప్రాజెక్టుల పురోగతిపై మాగుంట చర్చలు

సూర్యప్రతినిధి, ఒంగోలు




ఆధ్యయన సందర్శన కార్యక్రమంలో భాగంగా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి బుధవారం బెంగళూరులో మిగతా కమిటీ సభ్యులతో నిర్వహించిన మూడు సమావేశాల్లో పాల్గొన్నారు. ఆడిటర్ జనరల్ ఇచ్చిన రిపోర్టుపై మూడు కేంద్ర ప్రాజెక్టుల నిర్వహణ పురోగతిపై పరిశీలన జరిపారు. మొదటి సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, రెవెన్యూ శాఖ, కర్నాటక, గోవా రీజన్ ప్రతినిధులతో సమావేశమై ఆదాయ పన్ను శాఖలో 'తనిఖీలు, పట్టుబడులు, చర్యల అంచనాపై' ఆడిటు పనితీరు గురించి, రెండవ సమావేశంలో అంతరిక్ష శాఖ, ఇస్రో, విక్రం సారాభాయ్ సంస్థల ప్రతినిధులతో సమావేశమై 'జీసాట్ శాటిలైట్ సమర్ధత వినియోగం స్పెషల్ గ్రేడ్ కార్బన్ ఫైబర్ అభివృద్ధి' విషయాల గురించి మూడవ సమావేశంలో కేంద్ర కొత్త పునరుత్పాదక శక్తి మంత్రిత్వ శాఖ, కర్నాటక ప్రభుత్వ, ఇండియా సోలార్ ఎనర్జీ కార్పొరేషన్, బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రతినిధులతో సమావేశమై 'ఇంధన రంగంలో మార్పుల కొరకు జరుగుచున్న విధాన చర్యల' గురించి చర్చలు జరిపారు. ఈ చర్చల్లో 3 అంశాలకు సంబంధించి ప్రతినిధులు కోరిన అన్ని సదుపాయాలు, చేసిన సూచనలను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని వారికి కమిటీ సభ్యులు తెలియజేశారు.

## పెనుమర్రులో పల్లె పండుగ



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని పెనుమర్రు గ్రామంలో సిసి రోడ్లకు గ్రామ సర్పంచ్ కొక్కిలిగడ్డ సుమతి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేమూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయ్ బాబు, మాజీ సర్పంచ్ మన్నే పసి, టిడిపి నాయకులు,వార్డు సభ్యులు హాజరయ్యారు. మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సిసి రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.అందులో భాగంగా శంకుస్థాపన చేయడం జరిగిందని, ప్రభుత్వ సహకారంతో గ్రామాభివృద్ధికి పంచాయతీ పాలకవర్గం సమిష్టిగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డి శేఖర్, పంచాయతీ కార్యదర్శి సింధుజ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నగరం కళాశాలలో 18న జాబ్ మేళా

నగరం, మేజర్‌న్యూస్: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సంయుక్తంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి పి. ప్రణయ్, కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరిలు తెలిపారు. ఈ నెల 18వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, టాటా క్యాపిటల్, అరబిందో ఫార్మసీ, మాస్టర్‌మైండ్స్, ఎయూ ఫైనాన్స్ బ్యాంక్ కంపెనీల ప్రతినిధులు హాజరౌతారని, 150కి పైగా ఖాళీలున్నాయన్నారు. ఎంపికైన వారికి విద్యార్హతలు బట్టి రూ.10-20 వేలు మధ్య జీతం ఉంటుందన్నారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, ఎంబీఏ, పిజి విభాగాలకు చెందిన 18-32 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగులు తమ బయోడేటా, విద్యార్హతల సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు ఫొటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ సిహెచ్ రవికుమార్, మొబైల్ నెం.9347468946లో సంప్రదించాలని వారు కోరారు.

## ప్రారంభమైన నూతన మద్యం షాపులు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిధిలో ఐదు మద్యం షాపులకు ప్రభుత్వం నుండి అనుమతులు లభించాయి. బుధవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు బస్టాండ్ సెంటర్లో 43వ మద్యం దుకాణాన్ని నూతనంగా ప్రారంభించారు.40,41,42,44 దుకాణాలను కూడా వెల్లటూరు, పెదపులివర్రు తదితర గ్రామాలలో మధ్యాహ్నం ప్రారంభించారు. శాస్త్రక్తంగా వేద పండితులతో పూజలు జరిపించి షాపులను ప్రారంభించి అమ్మకాలను నిర్వహించారు.నూతన మద్యం కొరకు,మందు ప్రియులు షాపుల వద్ద బారులు తీరారు.భట్టిప్రోలు మద్యం షాపు వద్ద వంగర చలమయ్య సిద్ధాంతి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అనగాని ఏడుకొండలు, బట్టు మల్లికార్జునరావు, మాచర్ల నాగరాజు,యడ్ల జయ సీలరావు, డొక్కు శ్రీనివాసరావులు, కుక్కల వెంకటేశ్వరరావు,నక్కా శ్రీనివాసరావు,వంగర వీరయ్య, ఒక్కడాల ఆనంద్, ఇబ్రహీం బేగ్,బట్టు రాము,లంకా ప్రసాద్ పాల్గొన్నారు.

## కంభం చెరువును పరిశీలించిన జేసీ



కంభం, మేజర్‌న్యూస్: కంభం మండలంలోని కంభం చెరువును జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ పరిశీలించారు. ఈ నేపథ్యంలో కం భం చెరువుకు భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. ఇం కా 24 గంటల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు తీసు కోవాల్సిన జాగ్రత్తల గురించి సంబంధిత అధికారులకు గోపాలకృష్ణ పలు సూచ నలు ఇచ్చారు. మార్కాపురం సబ్ కలెక్టర్‌తో పాటు కంభం తహశీల్దార్ కిరణ్ పాల్గొన్నారు.

# అప్పికట్ల, మర్రిపూడి గ్రామాలలో సీసీ రోడ్ల శంకుస్థాపన



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలంలో పండుగ వాతావరణం తో పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా అప్పికట్ల గ్రామంలో 20 లక్షల వ్యయంతో 361 మీటర్ల పొడవునా మూడు మీటర్ల వెడల్పునా కాంట్రాక్టర్ రాజేష్ చే నిర్మించనున్న సిమెంట్ కాంక్రీట్ రోడ్డు వర్క్ ఐడి 0207057009/ఆర్ సి 99005214429 పంచాయతీ ఈ ఈ జిల్లా కలెక్టర్ కు సమర్పించగా పంచాయతీరాజ్ శాఖ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిధులు కేటాయించారు. సీసీ రోడ్డు శంకుస్థాపన పనులు బుధవారం నియోజకవర్గ ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గ్రామస్థాయిలో తీసుకున్న తీర్మానాలతో ఈ పనులను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మరిన్ని రోడ్లు వేసి ప్రజల సౌకర్యార్థం రోడ్ల సమస్య లేకుండా చేస్తానని నరేంద్ర వర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ, డి ఎల్ డి వో సువార్తమ్మ, ఎంపిడిఓ బాబురావు,పిఆర్ఎఈ మోహన్ రావు, గ్రామ సర్పంచ్ గుత్తికొండ రజిని-రాజేష్, ఇనగంటి గాంధీ, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మర్రిపూడి గ్రామంలో బస్టాండ్ నుంచి బేతల వెంకటేశ్వర్లు మీదగా తంబాలపల్లి హ్యాబిటేషన్ వరకు 20 లక్షల వ్యయంతో 279 మీటర్లు పొడవునా మూడు లీటర్లు వెడల్పున వర్క్ ఐడి 0207057006/ఆర్ సి 99 99005214453 కాంట్రాక్టర్ కె అంజిరెడ్డి నిర్మించనున్నారు కూడా బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యుడు నరేంద్ర వర్మ శంకుస్థాపన చేశారు. వారి వెంట జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ,డి ఎల్ డి వో సువార్తమ్మ, ఎంపిడిఓ బాబురావు,పిఆర్ఎఈ మోహన్ రావు,మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, ఇనగంటి గాంధీ, రమేష్ రెడ్డి, రోశి రెడ్డి,సుబ్బరాజు, శంకర్ రాజు, కోటేశ్వరరావు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో సీసీ రోడ్లకు శంకుస్థాపనలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని అడవుల దేవి, కొత్తపాలెం, పంచాయితీలలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి చెందితినే గ్రామ ప్రజలు బాగుంటారని చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను పంచుకోవాలన్నారు. సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. మరియు కొత్తపాలెం పెద్దూరు లో టిడిపి నాయకుడు దండుప్రోలు వెంకటేశ్వరరావు (డివిఆర్) ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో స్థానిక సర్పంచులు శ్రీనివాసరావు, కే. రవి, ఈవోపీఆర్డి రవిశంకర్, కార్యదర్శి ప్రసాద్ రావు, ఉప సర్పంచ్ సయ్యద్ అబ్బాస్ అలీ, ఎంపీటీసీ రాజేష్ ఖన్నా, మాజీ సర్పంచ్ సొంటి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు దండుప్రోలు నాగేశ్వరావు, కొక్కిలిగడ్డ బిక్షాలు, విశ్వనాథపల్లి శ్రీనివాసరావు, బి శ్రీను, ఎన్. రత్తయ్య, ఎం నరసయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మంచి మనసున్న నాయకులు ఆలపాటి ని గెలిపించుకుందాం



రేపల్లే, మేజర్‌న్యూస్: మంచి మనసున్న నాయకులు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఎన్నుకోవడానికి గ్రాడ్యుయేట్లు ఓటు నమోదు చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు వీరవల్లి శివరామకృష్ణ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్ల నమోదుకు యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు ఫారం-18 నింపాల్సి ఉంటుంది అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే ఏదైనా డిగ్రీ పూర్తి చేయాలి. ఎన్నికలు జరిగే జిల్లాల పరిధిలోని నివసించే గ్రాడ్యుయేట్లు తమ ఓటును నమోదు చేసుకోవచ్చు అన్నారు. గ్రాడ్యుయేషన్ ఎక్కడ పూర్తి చేసినా ఆధార్‌లోని అడ్రస్ ఆధారంగా తమ ఓటును నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు. అధికారులు వెరిఫికేషన్ కోసం వచ్చినప్పుడు దరఖాస్తుదారుడు ఒరిజినల్ సర్టిఫికెట్‌లు చూపించాలి. ఓటు హక్కు నమోదు చేసుకునే అభ్యర్థులు గ్రాడ్యుయేషన్ ప్రావిజనల్ సర్టిఫికెట్, ఆధార్, ఓటర్ ఐడీ, పాస్‌పోర్టు ఫొటోను అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు.కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల అభ్యర్థి మ తెలుగుదేశం పార్టీ బలవచ్చిన అభ్యర్థి అయిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ హైదరాబాద్ వివిధ రాష్ట్రాల్లో నివాసం ఉంటున్న రెండు జిల్లాల పట్టాభద్రుల గురించి చర్చించడం జరిగింది అన్నారు. హైదరాబాదులో వివిధ రాష్ట్రాల లో ఉంటున్న అభ్యర్థులతో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తానని చెప్పారు. పట్టబద్రుల రిజిస్ట్రేషన్ కు ఆఖరి తేదీ 6 నవంబర్ 2024 వరకు అవకాశం ఉందన్నారు.ఈ అవకాశాన్ని గ్రాడ్యుయేషన్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గుండెపోటుతో ఆర్టీసీ డ్రైవర్ మృతి - బస్సు డీ కొనడంతో సైకిలిస్టు మృతి





కర్లపాలెం, మేజర్‌న్యూస్: గుండె పోటుతో ఆర్ టి సి డ్రైవర్, బస్సు ఢీకొన డంతో సైక్లిస్ట్ మృతి చెందిన సంఘటన కర్లపాలెం జాతీయ రహదారిపై బుధవారం ఉదయం చోటుచేసుకుంది. ఆర్ టి సి కండక్టర్ వినుకొండలరావు మాట్లాడుతూ బాపట్ల డిపోకు చెందిన ఆర్ టి సి బస్సు ( AP072 0067) రేపల్లె నుంచి చీరాల వెళ్లుచుండగా కర్లపాలెం ముకుంద టీ స్టాల్ దాటిన తరువాత బస్సు డ్రైవర్ కు గుండె పోటు రావడంతో బస్సును పక్కనే ఉన్న పొలాలలోకి దూసుకుపోయి ఆగిపో యింది.బస్సులో పడిపోయి ఉన్న డ్రైవర్ డి. సాంబశివరావు (54 ) పరిశీలించగా చనిపోయినట్లు గుర్తించినట్లు కండక్టర్ తెలిపారు.బస్సు పొలాలలోకి వెళ్లే సమయంలో ముందు వెళుతున్న సైకిల్‌ను డీ కొట్టింది. సైకిల్ పై వెళుతున్న కొత్తనందయపాలెంకు చెందిన పిట్టు వెంకటేశ్వరరెడ్డి కాలికి తీవ్ర గాయమైంది.గాయపడిన క్షతగాత్రుడు వెంకటేశ్వ రరెడ్డిని 108 ద్వారా బాపట్ల ఏరియా వైద్యశాల కు తరలిం చారు మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశా లకు తరలిస్తుండగా మార్గమధ్యంలో వెంకటేశ్వరరెడ్డి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. బస్సులో సుమారు ప్రయాణికులు సుమారు 60 మంది ఉన్నట్లు కండక్టర్ వినుకొండలరావు తెలిపారు. ప్రయాణికులు అందరూ క్షేమంగా ఉండడంతో ఊపిరి పీల్చుకొన్నారు.కర్లపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భారీ వర్షాల కారణంగా గ్రామాలు నీట మునక

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో గత మూడు రోజుల నుండి కురుస్తున్న అతి భారీ వర్షాల కారణంగా మండలంలోని గ్రామాలన్నీ నీట మునిగాయి మండల కేంద్రమైన నిజాంపట్నంలో రహదారులు వర్షంతోనిండి ప్రజల రాకపోకలకు, వాహన సోదరులకు ఇబ్బందికరంగా మారింది. నిజాంపట్నం మిర్యాల వారి పాలెం దళిత గ్రామం నీట ముని గిజి ప్రజలకి ఇబ్బందికరంగా మాటలతో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తన సిబ్బందితో బుధవారం జెసిపి సహాయంతో కాలువలు తీసి నిలిచి ఉన్న నీటిని బయటికి పంపించారు. ఆయన వెంట సచివాలయం సిబ్బంది రమేష్, లోకేష్, గ్రామ ప్రజలు ఉన్నారు.

## పల్లె నిధులతో గ్రామాలు అభివృద్ధి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలోని దమ్మన్నవారిపాలెం, యాజలి ,బుద్దాం గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధిహామీ పథకం నిధులు 38.1 లక్షలతో పశువులు, మేకల షెడ్ల ,సీసీ రోడ్ల నిర్మాణంకు శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు కూటమి పార్టీ నాయకులు, అధికారులతో కలసి శంకుస్థాపన పూజలు చేశారు. తొలుత ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజుకు శాలువా పులమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నరేంద్రవర్మరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గురపసాల వెంకటేశ్వరమ్మ ,ఎంపీడీఓ శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ డి ఇ రాజన్న కార్యదర్శి గాయత్రి కూటమి నాయకులు నామన శిమన్నారాయన, నక్కల వెంకటస్వామి ,మాడా శ్రీని వాస రావు, పమిడిబోయిన శ్రీనివాసరావు, మడసాని బాలాజీ ,శంకర్, గురపసాల వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు బాధ్యతగా పనిచేయాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఇటీవల కురిసిన వర్షాలకు నీట మునిగిన సుమారు 30 ఎకరాల వరి పొలాలను గుర్తించి నష్టపరిహారంకు నమోదు చేయకపోగా మళ్ళీ వర్షాలు వచ్చి పొలాలు మునిగినప్పుడు చూద్దామని గ్రామ వ్యవసాయ సహాయ అధికారి అన్నాడని కర్లపాలెం మండలం దమ్మన్నవారిపాలెం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన పూజలు చేసిన అనంతరం ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు దృష్టికి రైతులు తీసుకొచ్చారు.వెంటనే స్పందించిన నరేంద్రవర్మరాజు గ్రామ వ్యవసాయ శాఖ సహాయకులు కళ్యాణ్ ను పిలిచి మునిగిన పొలాలకు ఎందుకు రాయలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రైతులు ,నాయకులు పాల్గొన్నారు

## నరసమ్మ పార్థివదేహానికి ఎరిక్షన్ నివాళి



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని వై.కొత్తపల్లి గ్రామ టీడీపీ నాయకులు, యూనిట్ ఇంచార్జ్ కొప్పర్తి వెంకటరెడ్డి తల్లి కొప్పర్తి నరసమ్మ మరణ వార్త తెలుసుకొని వారి భౌతికకాయానికి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. కుటమి సభ్యులు పాల్గొన్నారు.






# వర్ష బీభత్సం



**మొదటి పేజీ తరువాయి** గ్రామస్తులు ఈ సందర్భంగా కలెక్టర్ ను కోరడం జరిగింది. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ పూర్తి స్థాయిలో పరిశీలన చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌కు కూడా తెగిన కట్టను పరిశీలించారు. డ్రోన్ల సహాయంతో వర్షపు నీటిని పరిశీలించారు.

**కంట్రోల్ రూం ఆకస్మిక తనిఖీ**

కంట్రోల్ రూముకు ఫోన్ చేసిన ప్రతి ఒక్కరి సమస్యను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. బుధవారం ఆమె కలెక్టరేట్లోని జిల్లాస్థాయి కంట్రోల్ రూమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. అప్పటివరకు వచ్చిన ఫోన్ కాల్స్ వివరాలను సిబ్బంది నమోదు చేసిన తీరును పరిశీలించారు. ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకువెళ్తున్న విధానంపై ఆరా తీశారు. అనంతరం ఫిర్యాదుదారులతో కలెక్టర్ ప్రత్యేకంగా ఫోన్‌లో మాట్లాడారు. కాల్ సెంటర్ దృష్టికి తీసుకువచ్చిన సమస్య పరిష్కారం అయ్యిందా అధికారులు ఎంత సేపటికి స్పందించి సమస్యను పరిష్కరించారు తదితర వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు.

**నేడు కూడా విద్యాసంస్థలకు సెలవు**

ఈనెల 17న భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించినందున జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, అన్ని యాజమాన్యాలలోని పాఠశాలలు, కాలేజీలకు గురువారం కూడా సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు కూడా ఇళ్లలో నుంచి బయటకు రావద్దని ఆమె సూచించారు. భారీ వర్షాల వలన ఎలాంటి పరిస్థితి తలెత్తినా సమర్ధంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధమై ఉన్నట్లు చెప్పారు.



## జోరువానలో 'పల్లె పండుగ'

**మొదటి పేజీ తరువాయి** దామచర్ల మాట్లాడుతూ గ్రామాలు అభివృద్దే లక్ష్యంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం పల్లె పండుగకు శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగా ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ఒంగోలు మండలంలో అన్ని గ్రామాలు అభివృద్ధే లక్ష్యంగా ప్రత్యేక నిధులు కేటాయించి పనులు ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, ప్రభుత్వాధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మం పేరుతో ప్రజలను తప్పుదోవ

**అఖిల భారత యువజన సమాఖ్య**
**పూర్వ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య**




ఒంగోలు, మేజర్‌న్యూస్ : సనాతన ధర్మం పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న పాలకులపై యువత ఉద్యమించాలని అఖిలభారత యువజన సమాఖ్య పూర్వ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నాడు కరుణానిధి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో ఈశ్వరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సైన్సు దినదిన అభివృద్ధి చెందుతున్న తరుణంలో మతం పేరుతో కులం పేరుతో పాలకులు ప్రజలను మభ్యపెడుతూ మతాల మధ్య సిచ్చు రేపుతున్నారని అన్నారు. నాడు సనాతన ధర్మం పేరుతో సతీసహగమనం, భర్త చనిపోతే భార్యని స్థితిలో వేయటం దుర్మార్గమైన ధర్మాల పేరుతో తీవ్ర ఇబ్బందులకు గురి చేయగా టెక్నాలజీ మారి అనేక చట్టాలు న్యాయాలు రాజ్యాంగ రూపంలో వచ్చి నాటి దుర్మార్గ సంప్రదాయాలకు స్వస్తి పలికి నేడు స్వచ్ఛ స్వాతంత్రం ప్రజల ముందుకు వెళుతున్న తరుణంలో సనాతన ధర్మాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తూ పాలన సాగించాలని చూస్తున్న ప్రభుత్వాలను సాగనంపాలని పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబు మాట్లాడుతూ ఈనాడు అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చి హామీలను అమరపరచకుండా అబద్ధాలు మాటలు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని జిల్లాలో జిల్లా అభివృద్ధి కోసం పోరాటాలు చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు పి. ప్రభాకర్, పి. సుబ్బారావు, నాగరాజు ఫ్రాన్సిస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వాగులు, వంతెనల పరిస్థితిని పరిశీలించిన మండల అధికారులు




మద్దిపాడు, మేజర్‌న్యూస్ : వాగులు, వాగులపై నిర్మించిన వంతెనలను మండల అధికారులు తహసిల్దార్ సుజన్ కుమార్, ఎంపీడీవో జ్యోతి సందర్శించారు. తుఫాను నేపథ్యంలో భారీ వర్షాలు కురుస్తున్న వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కోస్టాల్ నుంచి గురవారెడ్డి పాలెం, గురువారెడ్డి పాలెం నుంచి నేలటూరు, గురవారెడ్డి పాలెం నుంచి పెద్ద కొత్తపల్లి మధ్య వంతెనలు నిర్మించారు.

ఈ వంతెనలు ప్రజల రాకపోకలకుఉపయోగపడుతున్నాయి. వర్షాలు కురిసిన నేపథ్యంలో ఈ వంతెనల మీదగా నీరు ఉదృతంగా ప్రవహిస్తున్నందున ప్రజల రాకపోకలకు అవాంతరం ఏర్పడింది. బుధవారం రోజు తాహసిల్దార్ సుజన్ కుమార్, ఎంపీడీవో, జ్యోతి సందర్శించి అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండుటకు సిబ్బందిని నియమించారు.

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం రోజు లోతట్టు ప్రాంతాలను సందర్శించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

## పల్లె పండుగ ద్వారా గ్రామ అభివృద్ధి :ఎంపీడీవో



పంగులూరు, మేజర్‌న్యూస్: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో స్వరూప రాణి అన్నారు. పల్లె పండుగ గ్రామపంచాయతీ వారోత్సవాల కార్యక్రమం బుధవారం మండలంలోని ముప్పవరం, జాగర్లమూడివారిపాలెంలలో గ్రామ వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీడీవో స్వరూప రాణి మాట్లాడుతూ ,పల్లె పండగ కార్యక్రమం ద్వారా వచ్చే నిధులతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చు అని తెలిపింది. గ్రామంలో సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో గ్రామంలో అన్ని సిమెంట్ రోడ్లు వేసామని, తరువాత మళ్ళీ ఇప్పుడు సిమెంట్ రోడ్డు నిర్మిస్తున్నామని చెప్పారు.

అనంతరం ఆయన సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివయ్య, పంచాయతీరాజ్ ఏఈ హనుమంతరావు, హౌసింగ్ ఏఈ కిషోర్ కుమార్, ఏపీవో సంతోషమ్మ, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం మద్దిపాడు మండలంలో జరిగింది. మండల పరిధిలోని కొలచన కోట గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన గుంటూరు మోషే ఇంటిలో విద్యుత్ మరమ్మతు చేయుట కొరకు కొలచనకోట సాయి అను వ్యక్తి నిచ్చిన సహాయంతో విద్యుత్ స్తంభం పైకి ఎక్కే క్రమములో ఇటీవల కురిసిన వర్షాలకు స్తంభాలు బాగా తడిసినందువలన విద్యుత్ షాక్ కొట్టి స్తంభం మీద నుంచి కిందపడి అక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ హాస్పిటల్‌కి తరలించారు.



# వివేకానంద కాలనీలోకి వర్షపు నీరు

- తక్షణమే స్పందించి లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే
- డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాలని అధికారులకు ఆదేశాలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: తుఫాన్ ప్రభావంతో గత రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలతో గిద్దలూరు పట్టణం, వివేకానంద కాలనీలోని ఇళ్లలోకి వర్షపు నీరు చేరటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని తెలుసుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి హుటాహుటిన సంఘటనా స్థలానికి సంబంధిత అధికారులతో చేరుకొని అక్కడి పరిస్థితిని పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వర్షపు నీరు ఇళ్లలోకి చేరిన తీరును అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ కాలువలు సరిగ్గా లేకపోవటం వలన వర్షపు చేరిందని అక్కడి మహిళలు తెలియచేయగా వెంటనే అక్కడ చేరిన నీటిని దారి మళ్లించాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా శాశ్వత పరిష్కారం చేయాలనీ అధికారులను ఆదేశించారు. నంద్యాల రోడ్డులోని సగిలేరు వాగు వరద ఉధృతిని పరిశీలించి, వరద ఉధృతంపై అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తున్నారని, ప్రజలకు ఏ అవసరం వచ్చినా కంట్రోల్ రూమ్ నెంబర్ కు కానీ లేదా తనకు కానీ ఫోన్ చేయవచ్చునని తెలిపారు. రాష్ట్రంతో పాటు నియోజకవర్గంలో ఈరోజు రేపు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపిందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించి భరోసాగా నిలుస్తుందన్నారు. తమకు సమస్య వచ్చిందని తెలియగానే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని భరోసా నిచ్చిన ఎమ్మెల్యేకి స్థానిక ప్రజలు ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వెంకట దాసు, మండల తాహసిల్దార్ ఆంజనేయ రెడ్డి, అధికార యంత్రాంగం, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భైరవకోనను సందర్శించిన ఎమ్మెల్యే ఉగ్ర



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు అధికంగా నీరుచేరి ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో జలపాతం వద్ద ఉధృతంగా నీరు ప్రవహించడంతో బుధవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి భైరవకోన సందర్శించారు. ఈసందర్భంగా జలపాతం వద్ద ప్రవహిస్తున్న నీటిఉధృతిని వీక్షించి అనంతరం దేవస్థానం పరిసరాలలో పరవళ్లతో ప్రవహిస్తున్న నీటిప్రభావం పరిశీలించి ప్రమాదాలు జరగకుండా అనునిత్యం పర్యవేక్షణ చేయాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. అనంతరం త్రిముఖదుర్గాంబ, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామిలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఎమ్మెల్యే ఉగ్రను, నాయకులను దేవస్థానం శేషవస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర వెంట పామూరు సిఐ భీమానాయక్, తహశీల్దార్ మంజునాధరెడ్డి, పలువురు నాయకులు దేవస్థానం సిబ్బంది ఉన్నారు.

# అకాల వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



దర్శి, మేజర్‌న్యూస్: అకాల వర్షాలలో ప్రజలు అప్రమత్తతో ఉండి జాగ్రత్తలు వహించాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీకోరారు. తుఫాన్ నేపథ్యంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల ప్రభావంతో దర్శి నియోజకవర్గంలో కూడా అనేక వాగులు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు కూడా నీటితో నిండుకున్నాయి కాలవల్లో నీరు ఉదృతంగా ప్రవహిస్తుంది ముఖ్యంగా మన ప్రాంతంలో అనేక వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కాబట్టి ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని గొట్టిపాటి లక్ష్మి కోరారు ముఖ్యంగా పిల్లలు కాలువలు, వాగులకు వెళ్ళవద్దని కోరారు, పశువుల కాపరులు రైతులు విద్యుత్ తీగల వద్ద వాగుల వద్ద దూరంగా ఉండాలి, పోలీస్ రెవెన్యూ అధికార యంత్రాంగం కూడా దర్శి ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కాలువల వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుల వద్ద హెచ్చరిక జెండాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె తెలిపారు. ఈ మేరకు జిల్లా అధికార యంత్రం స్థానిక పోలీస్ రెవిన్యూ శాఖలు కూడా చర్యలు తీసుకుం టున్నట్లు ఆమె వివరించారు. ఇప్పటికే పోలీస్ రెవిన్యూ శాఖలతో తాను మాట్లాడానని కూడా ఆమె వివరించారు. గత తుఫాను సందర్భంగా గణేష్ నిమజ్జనానికి వెళ్లిన యువకులు ఈతక వెళ్లిన యువకులు చనిపోయిన చేదు సంఘటనలు తిరిగి పునరావడం అవ్వకుండా అప్రమత్తత వ్యవహరించాలని ఆమె ప్రజానీకాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ ఈ వర్షాల సమయంలో పిడుగులు బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని ఆమె కోరారు.

# ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో ప్రపంచ ఆహార దినోత్సవం ఎంతో ఆర్భాటంగా నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షతన కళాశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంవత్సరం ఆహారం అందరి హక్కు అనే నేపథ్యం మీద కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, ముగ్గుల పోటీలు నిర్వహించారు. కళాశాల విద్యార్థులచే తయారు చేయబడిన వివిధ చిరుధాన్యాలు, పాలు, పండ్లు, మాంసం, మసాలా దినుసులు, తృణధాన్యాల ఆధారిత పోషక పదార్థాల ప్రదర్శన, వాటి పట్ల అవగాహన కల్పించే రీతిగా వివిధ స్టాళ్ళు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి.ఎన్.వి కృష్ణ ప్రసాద్ (తెనాలి డబల్ హార్స్ గ్రూప్ జనరల్ మేనేజర్) విశిష్ట అతిథిగా డాక్టర్ జాగర్లముడి లక్ష్మి, అసోసియేట్ డీన్ (రిటైర్డ్), సి.సి.ఎస్సి ,గుంటూరు మరియు గౌరవ అతిథిగా డాక్టర్ పి. ప్రసూన రాణి, అసోసియేట్ డీన్ వ్యవసాయ కళాశాల, డాక్టర్ డి.డి స్మిత్, అసోసియేట్ డీన్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల జ్యోతి ప్రజ్వలనంతో ప్రారంభించారు. ఈ సంవత్సరం ఆహార దినోత్సవ ప్రాధాన్యతను ఆహార భద్రతను మెరుగుపరచడానికి ఆహారాన్ని వృధా చేయడం తగ్గించడం, మౌలిక సదుపాయాలు మెరుగు పరచడం ముఖ్యమని ఆ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన మరియు ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహు మతి అందజేశారు. ఈ కార్యక్రమంలో బోధనా బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లె పండుగతో రోడ్లకు మహర్దశ: ఎమ్మెల్యే



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బుడ్డపల్లి గ్రామంలో 55 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైన్ల పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తర్లుపాడు మండలం కేతగుడిపి పంచాయతీలోని బుడ్డపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ పల్లెల్లో అభివృద్ధి పండగ మొదలైందని, ఇది అసలైన పండగని, పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాలు బాగుంటేనే రాష్ట్రాలు, దేశము బాగుంటాయని, గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వంను అధికారంలోకి తీసుకొచ్చారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని అన్ని పంచాయతీల మౌలిక వసతులు కల్పన కోసం కృషి చేస్తున్నారన్నారు. గ్రామ స్వరాజ్యం అనేది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, ఒకేరోజు 13,326 పంచాయతీలకు గ్రామసభలు నిర్వహించి, అభివృద్ధి పనులకు తీర్మానాలు చేయడం, చారిత్రాత్మక విషయమని, పల్లె పండుగలో రాష్ట్రంలో 4,500 కోట్లతో 30 వేల పనులను చేపడుతున్నామని అన్నారు. అలాగే ప్రస్తుతం మండలానికి మూడు కోట్ల ఇరవై ఏడు లక్షలు మంజూరు చేయడం జరిగిందని, బుడ్డపల్లి గ్రామంలోని బీసీ కాలనీలో 40 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, అలాగే గ్రామంలో 15 లక్షల రూపాయలతో డ్రైన్లు పనులను ప్రారంభిస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, జడ్పిటిసి వెన్న ఇందిరా, సర్పంచ్ డి.పెద్ద మస్తాన్, తెలుగుదేశం నాయకులు నంద్యాల కాశయ్య, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,మండల స్థాయి అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కొండయ్యను కలిసిన సీపీఐ రాష్ట్ర నేత నారాయణ



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి నారాయణ బుధవారం చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక టిడిపి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కొండయ్యను కలసి నియోజకవర్గ శాసనసభ్యులుగా గెలుపొందడంపై శుభాకాంక్షలు తెలిపారు. వారి ఇరువురుకు స్నేహ సంబంధాలు కలిగి ఉన్న నేపథ్యంలో నారాయణ చీరాల వచ్చినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ నియోజకవర్గం ప్రజల మన్నలను పొందుతూ మంచి పరిపాలన అందిచాలన్నారు. అనంత రం కొద్ది సేపు పలు విషయాలు గురించి చర్చించుకు న్నారు.

# గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే ఉగ్ర



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన మండల టీడీపీ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ బొబ్బూరి రాజేశ్వరిరమేష్ కుటుంబసభ్యులు నూతనంగా నిర్మించిన గృహప్రవేశం సందర్భంగా జరిగిన వేడుకల్లో బుధవారం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి నూతన గృహప్రవేశం సందర్భంగా బొబ్బూరి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర వెంట మండల టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు ఉన్నారు.

# ఏ పరిస్థితినైనా ఎదుర్కొంటాం: జేసి



కొమరోలు, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం నేపథ్యంలో కురిసిన భారీ వర్షాల కారణంగా అకస్మాత్తుగా వచ్చే ఫ్లాష్ ఫ్లడ్స్ నుండి అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ బుధవారం కొమరోలు మండలంలోని బాదినేని పల్లె గ్రామం వద్ద ప్రవహిస్తున్న పులి వాగును సందర్శించిన సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ అన్ని శాఖల అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని వాగులు, వంకలు ఉధృతంగా నీరు ప్రవహించే అన్ని ప్రదేశాలలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి పరిస్థితులైన ఎదుర్కోవడానికి సిబ్బంది అంతా సిద్ధంగా ఉన్నామని, అందులో భాగంగానే మార్కాపురం డివిజన్లోని పెద్దారవీడు, అర్ధవీడు, మార్కాపురం, కొమరోలు మండలాలను సందర్శించడం జరిగిందని తెలియజేశారు. వీలైనంత మటుకు ఎక్కువ ప్రవాహం ఉన్నచోట రాకపోకలను పూర్తిగా ఆపివేయాలని, ఒకవేళ ఏదైనా అత్యవసరం ఉన్నట్లయితే సంబంధిత సిబ్బందికి తెలియజేసినట్లయితే తగు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని సూచించారు. కేవలం అధికార సిబ్బంది అప్రమత్తంగా ఉండటమే కాకుండా, ప్రజలందరూ కూడా అవగాహన కలిగి అప్రమత్తంగా ఉన్నట్లయితే రాబోయే రెండు మూడు రోజుల్లో ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే అవకాశం ఉన్నందున, సహకరించి అత్యవసరమైతే తప్ప ఇంటిలో నుండి బయటికి రావద్దని సూచించడం జరిగింది. అలాగే పులి వాగు సమీపంలో రిపేర్‌లో ఉన్న చెక్ డ్యాము మరియు కట్ట తెగిపోయిన పరిస్థితిని స్థానిక సర్పంచ్, ప్రజలు ఆయన దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే డ్వామా పిడితో మాట్లాడి జనవరి మాసంలో అందుకు తగిన పనులను మంజూరు చేయించి పనులు జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆయన వెంట మార్కాపురం సబ్ కలెక్టర్ త్రివినాగ్, స్థానిక తాసిల్దార్ భాగ్యలక్ష్మి, ఎంపీడీవో మస్తాన్వలి ,ఇఒఆర్డి బ్రహ్మయ్య, పంచాయతీ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక ఎస్సై వెంకటేశ్వర నాయక్ తన సిబ్బందితో మండలంలోని అన్ని వాగులు వద్ద బందోబస్తు పకడ్బందీగా ఏర్పాటు చేశారు.




# చదలవాడ చెరువుకు గండి

ఒంగోలు టు చీరాల రహదారిపై వర్షపు నీటిని పరిశీలించిన కలెక్టర్

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చదలవాడ చెరువుకు గండి పడి చదలవాడ గ్రామం వద్ద ముంపుకు గురైన ఒంగోలు - చీరాల జాతీయ రహదారిని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా బుధవారం సాయంత్రం మరో సారి పరిశీలించారు. గండిపడిన చెరువు నుండి నీటిని మరలించేందుకు చేపట్టిన పనులను జిల్లాకలెక్టర్ పరిశీలించారు. అప్రమత్తంగా వుంటూ రహదారిపై నీటిఉధృతి పూర్తిగా తగ్గేవరకు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఒంగోలుఆర్డీఓ లక్ష్మిప్రసన్న, ప్రాజెక్ట్ ఎస్.ఈ అబుత్‌అలీం వున్నారు.

# రూ.85లక్షలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపన



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టన పల్లె పండుగ వార్షికోత్సవాలు కార్యక్రమంలో భాగంగా బుధవారం సంతనూతలపాడు మండలం సంతనూతలపాడు గ్రామంలో 85 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డులకు, సైడ్ డ్రైన్స్‌లకు సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు బొడ్డు శంకర్, జడ్పీ సీఈఓ చిరంజీవి, పిడి జోసెఫ్, డిఇ కృష్ణమోహన్, ఎపిడి వెంకటస్వామి, యంపిడిఓ, తహసీల్దార్, చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, మండల, గ్రామ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా వివోఏలకు బాసటగా జై భీమ్ రావ్ భారత్ పార్టీ ఇంచార్జి హేబేలు



పంగులూరు, మేజర్‌న్యూస్: డ్వాక్రా వివోఏలకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయస్థానం ఇచ్చినట్లు ఆర్డర్ ను అమలు చేయమని బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ వారికి ఆర్డర్ కాపీలను సమర్పించినట్లు అద్దంకి జై భీమ్ రావ్ భారత్ పార్టీ ఇంచార్జ్ పులిపాటి హేబెలు తెలిపారు. జె పంగులూరు మండలం పంగులూరు గ్రామంలోని గోళ్ళ సుభాషిణి, షేక్ మీరాభి వెలుగు డ్వాక్రా వివో ఏ లు పని చేస్తుండగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మండలంలో 20 మందిని తొలగించారు. పంగులూరు గ్రామంలో తొలగింపబడిన ఇద్దరు డ్వాక్రా వివోఏలను వారి హక్కుల సాధనకై మాజీ న్యాయమూర్తి, ప్రస్తుత హైకోర్టు ప్రముఖ న్యాయవాది జై భీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్‌కుమార్ ఆశ్రయించగా హైకోర్టు వారు 20-09-2024న వారి విధులకు ఆటంకం కలిగించవద్దని ఆర్డర్ ఇవ్వడం జరిగిందని జై భీమ్ రావ్ భారత్ పార్టీ అద్దంకి ఇంచార్జ్ పులిపాటి హేబెలు తెలిపారు.వారిని జాయిన్ చేయించుట కొరకు జాయింట్ కలెక్టర్ కి కోర్టు ఆర్డర్ కాపీలను సమర్పించడం జరిగిందని తెలిపారు.

డ్వాక్రా వెలుగు వివో ఏ లను తొలగించిన నాటి నుండి ఆర్డర్ కాపీ తెప్పించి జాయింట్ కలెక్టర్ గారిని కలిసేంతవరకు అండగా నిలబడిన జై భీమ్ రావు భారత్ పార్టీ అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జి పులిపాటి హేబేలు, వారి తరపున న్యాయస్థానంలో వాదనలు వినిపించి గెలిపించిన జై భీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రావణ్ కుమార్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితులు గోళ్ళ సుభాషిని, షేక్ మీరాబి, ఇన్చార్జి పులిపాటి హేబేలు, మంద జోసెఫ్ తదితరులు ఉన్నారు.



# సిసి రోడ్లకు ఎమ్మెల్యే బిఎన్ శంఖుస్థాపన

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టన పల్లె పండుగ వార్షికోత్సవాలు కార్యక్రమంలో భాగంగా బుధవారం సంతనూతలపాడు మండలం మంగమూరు గ్రామంలో 30 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డులకు సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు అబ్బురి శ్రీనివాసరావు, డిఇ కృష్ణమోహన్, ఎపిడి వెంకటస్వామి, యంపిడిఓ, తహసీల్దార్, మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు, నల్లూరి కృష్ణారావు, అబ్బురి నారాయణ, వలేటి రవి, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కంకణాల గోపి, కొండసింగు రాజు, మండల, గ్రామ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల ఉడ్ నగర్ నందు ప్రఖ్యాత హృద్రోగ వైద్య నిపుణులు డాక్టర్ పృథ్వి శ్రీనివాస్, డాక్టర్ బి.మంజువాణి షుగర్ వ్యాధి, హార్మోన్ నిపుణులుచే నెలకొల్పబడిన పి.వి.ప్రజ్ఞ హాస్పిటల్ (హార్ట్‌సెంటర్)ను బుధవారం చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధునాతన వైద్య పరికరాలతో అత్యున్నత వైద్య ప్రమాణాలతో కూడిన శ్రీ ప్రజ్ఞ హాస్పటల్‌ను చీరాల ప్రాంతంలో ప్రారంభించడం శుభ పరిణామమన్నారు. పేద మధ్యతరగతి వారందరికి మంచి వైద్యం అందుతుంది అనే ఆశాభావం వ్యక్తం చేశారు. హాస్పటల్‌కి వచ్చే ప్రజలకు మంచి వైద్యాన్ని అందించి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని డాక్టర్లకు తెలియజేశారు. చీరాల పరిసర ప్రాంతాలలోని ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, శ్రేయోభిలాషులు, సన్నిహితులు పాల్గొన్నారు.

# కొత్తపట్నంలో 4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు

పొంగి పొర్లుతున్న వాగులు, పోలీసు బందోబస్తు




కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : బంగాళాఖాతంలో ఏప్రిల్ ఆల్ఫా పైన ద్రోని ప్రభావం వల్ల గత మూడు రోజులుగా కొత్తపట్నంలో భారీ వర్షపాతం నమోదయింది. సముద్ర నీటిమట్టం పెరగడంతో అలలు ఉదిరితే ఎక్కువగా ఉండి సుమారు 15 మీటర్ల మేర సముద్రం ముందుకు రావడం జరిగింది. దీంతో అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం కలెక్టర్ ఆదేశాల మేరకు మత్స్ శాఖ సంయుక్త సంచాలకులు చంద్రశేఖర్ రెడ్డి ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీ ప్రసన్న జిల్లా పంచాయతీ అధికారి జి వెంకట్ నాయుడు కొత్తపట్నం మండలానికి సందర్శించి స్థానిక అధికారులకు దశాదిశా నిర్దేశించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాల వల్ల వాగు పై నాలుగు అడుగులు నీరు పైకి ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో తాసిల్దార్ మధుసూదన్ రావు ఎస్సై సుధాకర్ స్థలాన్ని పరిశీలించి ద్విచక్ర వాహనాలను వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారు. గత మూడు రోజులుగా గంగమ్మ గుడి ఎదురుగా ఉన్న ఎస్టీ కుటుంబాల ఇళ్లల్లో నీరు చేరడంతో వారిని తక్షణమే ఎలాంటి ప్రాణహాని, ఆస్తి నష్టం జరగకుండా పునరావాస కేంద్రాలకు తరలించి భోజన వసతి కల్పించారు. 16 వ తేదీ నాలుగు సెంటీ మీటర్లు వర్షం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికకు ఓటు నమోదు చేసుకోవాలి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల శాసనసభ్యుడు నరేంద్ర వర్మ ఆదేశానుసారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో అర్హులు ఓటు నమోదు చేసుకోవాలని పిట్టలవానిపాలెం తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరీ యానెట్ సొపాటి కోరారు. ఫామ్ 18 సమర్పించి ఓటు నమోదు చేసుకోవాలన్నారు. 2021 నవంబర్ ఒకటో తారీకు ముందు బ్యాచిలర్స్ డిగ్రీ పట్టభద్రులైన వారందరూ, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల నందు యువత ఉద్యోగుల కొరకు, యువతకు ఉపాధి కొరకు, ఉన్నత విద్య కొరకు, యువత తరుపున ప్రభుత్వ, ప్రైవేటు రంగాలతో చర్చించి మంచి ఉజ్వల భవిష్యత్తు కొరకు, పట్టభద్రులు ఓటు హక్కును ఉపయోగించి మంచి నాయకుని ఎన్నుకునే అవకాశం యువత ముందు ఉన్నది. కావున పట్ట భద్రులైన అందరూ తమ ఓటును నమోదు చేసు కోవా లని కోరుచున్నాము. ఈ అప్లికేషన్ ఫామ్ -18తో పాటుగా

1). ఒరిజినల్ డిగ్రీ లేదా ప్రొవిజనల్ సర్టిఫికెట్.

2). ఆధార్ కార్డ్

3). ఓటర్ కార్డు

4). రీసెంట్ పాసుపోర్టు సైజ్ ఫోటో

5). మొబైల్ నెంబరు ను ఫామ్-18 తో పాటుగా సమర్పించవలసి ఉన్నది. ఈ అప్లికేషన్ సమర్పించు టకు ఆఖరి తేదీ 6 నవంబర్ 2024.ఈ ఫారం -18 అప్లికేషన్ కొరకు మండల తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు, గ్రామ పార్టీ అధ్యక్షుల వద్ద మరియు మండల తెలుగు మహిళా అధ్యక్షు రాలు డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి వద్ద కలవు. కావున పూర్తి చేసిన అప్లికేషన్ ఫారం-18 లను మండల పార్టీ ఆఫీస్ వద్ద గాని, గ్రామ పార్టీ అధ్యక్షులకు కానీ లేదా స్వయంగా మండల తెలుగు మహిళ అధ్యక్షురాలుకు కూడా ఈ నెల ఖరులోపు సమర్పించవచ్చును. సంప్రదించగలరు :1.డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి - 8919273336 / 2.గోపి మండల తెలు గుదేశం పార్టీ కార్యాలయ సిబ్బంది 9398550066

# సినిమా షూటింగులకు పల్లెటూరు వాతావరణం అనుకూలం



నగరం, మేజర్‌న్యూస్: సినిమా షూటింగులకు పల్లెటూరు వాతావరణం అనుకూలంగా వుంటుందని సినీ దర్శకుడు దిలీప్‌రాజా అన్నారు. బుధవారం స్థానిక మండల కేంద్రమైన నగరం శ్రీ పద్మావతీ సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానం కల్యాణ మండపంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరం, రేపల్లె పరిసర ప్రాంతాల్లో సినిమా షూటింగ్‌లకు అనుకూల వాతావరణంతోపాటు పలు దేవాలయాలున్నాయన్నారు. కథకు అనుకూలంగా వుండే లొకేషన్ల కోసం వెతుకుతుండగా నగరంలోని కళాశాల లేబొరేటరీలు, పరిసరాలు చక్కగా సరిపోతాయని గుర్తించామన్నారు. తాను పుట్టి పెరిగింది పల్లెటూరు అయినందున ప్రత్యేక అభిరుచితోనే ఈ ప్రాంతంలో సినిమా చిత్రీకరం చాలనే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. ఈ సంవత్సరం నవంబరు నెలలో సినిమా షూటింగ్ కోసం కళాశాల యాజమాన్యం వద్ద అనుమతి పొందామని, క్రియేటివిటీ ఉన్న యువతీ, యువకులకు అవకాశంగా మలచుకోవాలన్నారు. పల్లెటూర్లను ప్రోత్సహించడమే కాకుండా, సినిమా అవకాశాల కోసం ఎదురుచూసే స్థానికులను ప్రోత్సహించేందుకు అవకాశం కల్పిస్తామని, నటనలో లేక ఇతర విభాగాల్లో ఆసక్తి ఉన్న వారికి అవకాశాలు కల్పిస్తామన్నారు. తొలుత స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల లేబొరేటరీలు, పరిసరాలను దిలీప్‌రాజా పరిశీలించారు. ఆయన వెంట కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, ఉపాధ్యా యుడు సురేష్ బాబు, అమరేష్‌రెడ్డి తదితరులున్నారు.

# పల్లె పండుగ వారోత్సవాలలో ఎమ్మెల్యే వేగేసన నరేంద్ర వర్మ



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా పిట్టలవాని పాలెం మండలం మంతెనవారిపాలెం గ్రామంలో డంపింగ్ యార్డ్‌కు సిమెంట్ రోడ్లు నిర్మాణం కొరకు పూజా కార్యక్రమం శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి పెద్దల సహకారంతో బాపట్ల నియోజకవర్గంలోని అంతర్గత రోడ్లను డ్రైనేజీలను త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ప్రతిదీ పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీల మేర మండలంలోని ప్రతి గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు మండల తహసిల్దార్ మెహర్ కుమార్, ఎంపీడీవో సత్యనారాయణ, పి ఆర్ ఏ ఈ రఘు, ఏపీఓ సుభాషిని, ఉమ్మడి కూటమి నాయకులు జనసేన సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు మురళి, వెంకటపతి రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసులలో సత్వర న్యాయం జరిగేలా చూడాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులైన వారికి సత్వరమే న్యాయం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం జిల్లాస్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది.ఎస్సీ, ఎస్టీలకు జనన ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డులు తప్పనిసరిగా మంజూరు చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు. చట్టం కింద నమోదైన కేసుల దర్యాప్తు వేగంగా కొనసాగించాలని పోలీస్ అధికారులను ఆయన ఆదేశించారు. రేషన్ కార్డులు లేని వారిని గుర్తించి వారి చేత ఆన్ లైన్ లో దరఖాస్తులు చేయించాలన్నారు. గడిచిన పది నెలలో ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద బాపట్ల జిల్లాలో 86 కేసులు నమోదయ్యాయన్నారు. ఇప్పటివరకు 68 కేసులలో బాధితులకు రూ.33 లక్షలను పరిహారం కింద నగదు పంపిణీ చేశామన్నారు. ప్రాథమిక దర్యాప్తుతో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. మూడు కేసుల దర్యాప్తునకు హైకోర్టు స్టే ఇచ్చిందన్నారు. పాత ప్రకాశం పరిధిలోని 138 కేసులు బాపట్ల జిల్లా పరిధిలోకి రాగా అవన్నీ కోర్టు పరిధిలోనే పెండింగ్‌లో ఉన్నాయన్నారు. బాధితులకు మేలు చేయడానికే చట్టాలు ఉన్నాయని చీరాల శాసనసభ్యులు ఎం మాల కొండయ్య తెలిపారు. ఈ సమావే శంలో డి ఆర్ ఓ సిహెచ్ సత్తిబాబు జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని జె రాజాదెబోరా, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవో లు, డిఎస్పిలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైసీపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం గురువారం స్థానిక లక్ష్మీగణపతి కళ్యాణ మండపంలో సాయంత్రం న గం 4లకు జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు బొల్లిముంత ఏడుకొండలు బుధవారం తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గ పార్టీ ఇన్ ఛార్జ్ వరికూటి అశోక్ బాబు అధ్యక్షతన జరిగే ఈసమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనా లని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న గౌతమ్ రెడ్డి పరిచయ కార్యక్రమం జరుగుతుందన్నారు.ఈ సమావేశానికి పార్టీ నాయకులు, కార్య కర్తలు తప్పక హాజరు కావాలని ఏడుకొండలు విజ్ఞప్తి చేశారు.

## పల్లె పండుగలో ఇన్చార్జ్ ఎరిక్షన్



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలో పండుగ వాతావరణంలో పల్లె పండుగ వారోత్సవాలను బుధ వారం టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని పలు వీధుల్లో రూ.1.40 కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్లకు ఆయన శంకుస్థాపన చేసిన చేశారు. గత ప్రభుత్వంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని ఆయన అన్నారు. వైసీపీ పాలనలో వాళ్ళ జేబులు నింపుకొని అభివృద్ధిని మాత్రం ఎక్కడ పట్టించుకోలేదని ఆయన అన్నారు. యర్రగొండ పాలెం పట్టణ, నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గ్రామ స్థాయిలో తీసుకున్న తీర్మానాలతో ఈ పనులను ప్రారం భించినట్లు ఎరిక్షన్ బాబు తెలిపారు. రాబోయే రోజులలో నియోజకవర్గంలో మరిన్ని రోడ్లను వేసి ప్రజల సౌకర్యార్థం రోడ్ల సమస్య లేకుండా చేస్తామని ఎరిక్షన్ బాబు తెలి పారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారు లు, టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మహబూబ్ సుభాని ఉరుసు మహోత్సవం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొండపేట గ్రామం నందు వెలసిన శ్రీశ్రీ హజరత్ మహబూబ్ సుభాని స్వాముల వారి 32వ ఉరుసు మహోత్సవం అత్యంత ఘనంగా అంగరంగ వైభవంగా జరిగినది. ఈ ఉరుసు మహోత్సవంలో గిద్దలూరు పరిసర ప్రాంత ప్రజలు, భక్తులు అందరూ కుల, మతాలకు, వర్గాలకు అతీతంగా పాల్గొని ఈ ఉరుసు మహోత్సవాన్ని జయప్రదం చేశారని దర్గా ముజావర్లు సయ్యద్ మహబూబ్ వలి వారసుడు సయ్యద్ ఖాసిం వలి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దర్గా యూత్, దాతలు తదితరులు పాల్గొన్నారు.

## టపాసుల దుకాణాల స్థల పరిశీలన



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వి. మురళి ఆదేశాల ప్రకారం దీపావళి పర్వదినం సందర్భంగా తాత్కాలిక టపాసుల దుకాణాల ఏర్పాటు నిమిత్తం బాపట్ల పురపాలక సంఘం నందు గల పురపాలక సంఘ ఉన్నత పాఠశాల మైదానాన్ని మునిసిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, బాపట్ల ఫైర్ ఆఫీసర్ వై.వెంకటేశ్వర రావు కలిసి పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా దుకాణాల ఏర్పాటు చేయాలన్నారు. టపాసులు కొనుగోలు చేయడానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తీసుకొనే జాగ్రత్తలు గురించి పోలీస్, ఫైర్ వారితో చర్చించారు. పట్టణ ప్రణాళిక అధి కారి యస్.మల్లిఖార్జున రావు, టౌన్ సర్వేయర్ డి. మాధవి, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కదిరి పార్థసారథి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణానికి చెందిన ప్రముఖులు బొట్లపాటి వెంకటరోశయ్య కుమారుడు వెంకట మహేంద్ర, అఖిల వివాహవేడుకల్లో మంగళవారం రాత్రి కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్థసారథి,పలువురు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## శభాష్ శ్రీను



పామూరు, మేజర్‌న్యూస్: గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు వర్షపు నీటితో కట్టతెగి గ్రామంలోకి నీళ్లు వస్తున్న సమాచారం తెలుసుకున్న టిడిపి యువ నాయకులు యారవ శ్రీని వాసులు గ్రామాన్ని కాపాడేందుకు ముం దుకు అడుగు వేశారు. మండల పరిధిలోని పడమర కట్టకిందపల్లి గ్రామంలో కట్టతెగి నీరు చెరువులోకి వెళ్లవలసిన నీరు గ్రామం మీదకు, వ్యవసాయ పొలాలపై వెలుతున్న విషయాన్ని గ్రామస్తులు యారవ శ్రీనివాసులు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన వెనువటనే జెసిబితో వర్షపు నీరు ఇళ్లల్లోకి రాకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి నీటిని చెరువులోకి మళ్లింప చేశారు. దాంతో గ్రామస్తులు యారవ శ్రీనివాసులను అభినందించారు.

## పల్లె పండుగ రాష్ట్ర అభివృద్ధికి వేదిక



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పల్లెకోనలో బుధవారం"పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాలు" జరిగాయి.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు దావూరి వెంకటలలి తమల్లేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చెప్పారు. మన పల్లె సీమల అభివృద్ధికి బాట పడుతున్నదన్నారు. పల్లె పండుగ-ప్రగతికి అండగా వారోత్సవాలలో భాగంగా నిర్మించనున్న అంతర్గత సిసి డ్రైన్స్, మెటల్ రోడ్లకు నిధులు మంజూరు అవుతాయన్నారు.ఈ సందర్భంగా పల్లెకోనలో రూ15 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎం పీటీసీ సభ్యులు దున్న తిరుపతి బాబు, ఎంపీడీవో ఎస్.వి.రమణ, ఈవోపిఆర్డి టి.ఉహరాణి,గ్రామ కార్యదర్శి, ఎన్ఆర్ఈజిఎస్ ఏపీవో శివ పార్వతి, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, పంచా యతీ,గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నీట మునిగిన ఇళ్లను పరిశీలించిన మహేంద్ర నాథ్

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అక్కయ్యపాలెం పంచాయతీ అబ్దుల్ కలాం కాలనీ నందు నీట మునిగిన ఇల్లును పరిసరాలను పరిశీలించిన చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్, గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పరిసరాలను శుభ్రం చేయిస్తానని, వీధి దీపాలను ఏర్పాటు చేపిస్తానని అన్నారు, నీట మునిగిన మగ్గం చేనేత కార్మికుడుకు రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, తెలుగు దేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మండలంలో భారీ వర్షాలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం వలన టంగుటూరు మండలంలో గత రెండు రోజులు నుండి భారీ వర్షాలు పడుతుండటంతో మండల రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు అప్రమత్తమై ముందస్తు చర్యలు చేపడుతున్నారు. బుధవారం జిల్లా అధికారులు ప్రకటించిన రీతిగా టంగుటూరు మండలంలో 95 శాతం పైగా మిల్లీమీటర్ల వర్షము నమోదు అయింది. ఈనెల 17వ తేదీన వాయుగుండం తీరాన్ని తాకే సమయం వరకు భారీ నుంచి,అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ ప్రకటన చేయటంతో మండలంలోని సముద్ర తీర ప్రాంతాల ప్రజలు, లోతట్ట గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. సముద్ర తీర ప్రాంతాలైన అనంతవరం, తాళ్ల పాలెం, కేసుపాలెం, తేటుపురం, పసుపుదురు, వెలగపూడి, ఆలకూరపాడు గ్రామాలలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఆలకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు చర్యలో భాగంగా కొంతమంది ప్రజలను తరలించి భోజన వసతి ఏర్పాటుచేశారు. కేసు పావులెంలోని మరి కొంతమందిని పాకల తరలించి వారికి తగిన ఏర్పాట్లను చేశారు. టంగుటూరు పోతల చెంచయ్య వెస్ట్ కాలనీలో రోడ్లు మీద వర్షం నీరు చేరడంతో రెవిన్యూ అధికారులు మంగళవారం రాత్రి నుండి బుధవారం ఉదయం వరకు జెసిబిలతో నీటిని మళ్ళించారు. మండల తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో దేవసేన కుమారి మండలంలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు ఆలకూరపాడు రోడ్డులోని మన్నూరు ఈతముక్కల వెళ్లే నాలుగు సప్టాలను పరిశీలించి ఆయా గ్రామ ప్రజలను అప్రమత్తం చేసి వరద నీటిలో ఎవరు ప్రయాణించరాదని తెలిపారు. మండలంలోని రైతులు వేసిన కొన్ని పంట పొలాలు నీటితో మునగటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. లోతట్టు గ్రామాల అంతర్గత రోడ్లలో వర్షపు నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బుధవారం సాయంత్రం 6గంటల నుండి టంగుటూరులో భారీ వర్షం పడుతూనే ఉంది. ఈ ప్రభావం ఈనెల 17వ తారీకు వరకు ఉండటంతో మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



## కన్యకా పరమేశ్వరి అమ్మవారి లడ్డూ విజేతలు

అద్దంకి మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీచక్ర సహిత శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి 53వ శరన్నవరాత్రి ఉత్సవాలు అనంతరం అమ్మవారి లడ్డూ కి లాటరీ పద్ధతిలో విజేతలను నిర్ణయించారు.పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద మంగళవారం రాత్రి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ లాటరీలో మొదటి బహుమతిగా కురిచేటి దినేష్ 53 కేజిల లడ్డుతో పాటు గోల్డ్ కాయిన్ లభించింది. అదేవిధంగా రెండవ విజేతగా అర్వపల్లి సురేంద్రబాబు 18కేజిల లడ్డుతో పాటు గోల్డ్ కాయిన్ దకించుకోగా మూడవ విజేతగా ఊటుకూరి పూర్ణచంద్రరరావు గోల్డ్ కాయిన్ గెలుచుకున్నారు. వీరికి ఆలయ పాలక మండలి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఊటుకూరి రామకోటేశ్వరరావు, కార్యనిర్వహక అధ్యక్షులు చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి హనుమంతరావు, కోశాధికారి నేరేళ్ళ శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోకూరి శ్రీనివాసరావులు, పాలకమండలి సభ్యులు ఉన్నారు.

# అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ రాష్ట్రఅధ్యక్షుడిగా శంకరాచార్య గురుస్వామి



పంగులూరు, మేజర్‌న్యూస్: అఖిలభారత అయ్యప్ప ధర్మప్రచారసభ (ఏబీఏపీ) నేతృతంలో అయ్యప్ప స్వామి భక్తుల కోసం రూ.1.5కోట్ల వ్యయంతో శాశ్వతఅన్నదాన భవనాన్ని నిర్మించనున్నట్లు ఏబిఏపి ఆంధ్రప్రదేశ్ నూతన రాష్ట్ర అధ్యక్షులుగా ప్రమాణ స్వీకార చేసిన సిహెచ్ శంకరాచారి అన్నారు. ఈ సందర్భంగా ఏబీఏపీ జాతీయ కార్యదర్శి రుద్రకోటేశ్వర్‌రావు అధ్యక్షతన జాతీయఅధ్యక్షులు కే.అయ్యప్పదాస్ అమృత హస్తాలతో శ్రీశంకర్ రెసిడెన్సీ, పాలకొండ, శ్రీకాకుళం రోడ్డులోని కాన్ఫరెన్స్ హాల్‌లో కరపత్రికలను విడుదల చేసినట్లు శంకరాచార్య గురుస్వామి తెలిపారు. ఏబీవీపీ జాతీయ విభాగం వారి అదేశాలను అనుసరించి ఏబీఏపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఅధ్యక్షునిగా భాధ్యతలు నిర్వహిస్తున్న బాపట్ల జిల్లా సంతరావూరు నివాసి సిహెచ్ శంకరచారి గురుస్వామిని ఈ శాశ్వత ఉచిత అన్నదాన కార్యక్రమ భవన నిర్వహణాధికారిగా అదనంగా నియామక ఉత్తర్వులు జారీచేసింది. శబరిమలకు యాత్రదీక్షలో వెళ్లే అయ్యప్ప స్వామి భక్తులకు కార్తీకమాస మొదటి రోజు నుండి అనగా వచ్చే నెల 4 నుండి శబరిమల దేవస్థాన క్యాలెండర్ ప్రకారం దేవాలయం తెరిచివున్న అన్ని దినములలో ఉచిత నివాస వసతి, వాహన పార్కింగ్, ఉదయం, సాయంత్రం అల్పా హారం, మధ్యాహ్నం అన్నప్రసాదం అందిచాలని శుభస్పూర్తితో ఏబీవీపీ సభ్యుల ఆర్థిక సహాయ సహకారాలతో ఎరుమెలి నుండి శబరిమలకు వెళ్లే దారిలో గల నీలక్కల్ (శివ టెంపుల్‌కు) 5 కిలోమీటర్ల దూరంలో నారాయణ్ తోడు అను ప్రాంతంలో ఏబిఏపీ ఆధ్వర్యంలో శాశ్వత అన్నదాన మందిరం కోటి న్నర రూ పాయలతో వ్యయంతో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో కేరళ మూర్తిగురుస్వామి, ఎన్‌ఈసి సభ్యులు పిట్టా శ్రీహరి, ప్రవీణ్ నంబూద్రి విశాఖ నాగార్జున గురుస్వామి, శ్రీ శంకర మఠం ట్రస్ట్ సెక్రటరీ శబరిమల ఇన్ఫ్మేషన్ సెంటర్ విశాఖ ఆఫీసు ఇన్చార్జి సతీష్, వివిధ జిల్లాల జాతీయ సభ్యులు,సీనియర్ గురుస్వాములు పాల్గొన్నారు.

## పూలు, కూరగాయల సాగు రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం



అద్దంకి మేజర్‌న్యూస్: పూలు, కూరగాయల సాగు రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తున్నట్లు ఉద్యాన శాఖ అధికారిణి ఎస్ దీప్తి తెలిపారు. నాగులపాడు వేలమూరి పాడు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూరగాయలు సాగు చేయు రైతులకు ఎకరాకు 8 వేలు రూపాయలు ,పూల సాగు చేయు రైతులకు ఎకరాకు 6,200 రూపాయలు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని రైతు సేవా కేంద్రాలలో ఈ పంట సామాజిక తనిఖీ మరియు గ్రామ సభ నిర్వహించి తుది జాబితాను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. వర్షాలకు పొలాలలో నీరునిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపనబోయిన అంజయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకురాలు అనూష పాల్గొన్నారు.

## అధిక వర్షాలకు నష్టపోయిన పంట పరిశీలన



పంగులూరు, మేజర్‌న్యూస్: అధికవర్షాల కారణంగా నష్టపోయిన పంటలకు ప్రభుత్వ సాయం అందిస్తామని జిల్లా వ్యవసాయ అధికారి వై రామకృష్ణ అన్నారు. మండలంలోని రేణింగవరంలో రైతు సభలో పాల్గొన్నారు. పంట నమోదు చేసిన రైతుల వివరాలను సభలో చదివి వినిపించారు. అనంతరం అధిక వర్షాలకు నష్టపోయిన కొండమూరు రేణంగివరం గ్రామాలలో రైతులు సాగుచేసిన పంట పొలములను పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. ఈసమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వై.రామకృష్ణ, వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీ కె.వి.శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి,రైతులు పాల్గొన్నారు. ఈసమావేశంలో కొండమూరు సర్పంచి శివమ్మ గారు,నాయకులు నాలి అంజియ్య, శ్రీనివాసరావు, పెద్దిరెడ్డి, శ్రీనివాసరావు, రైతు సేవాకేంద్రం అధికారులు దీనిష్,శివాణి,పృధ్వీ ఫిలిప్స్, రైతులు పాల్గొన్నారు.

## వాడరేవు గ్రామస్తులకు సౌకర్యం కల్పించిన ఎస్ఐ



చీరాల, మేజర్‌న్యూస్: అల్పపీడన ద్రోణి కారణంగా బాపట్ల జిల్లా వ్యాప్తంగా గత నాలుగు రోజుల నుంచి విస్తారంగా వర్షాలు కురుసున్నాయి. ఈ క్రమంలో చీరాల లోని వాడరేవు గ్రామంలో వైఎస్సార్ కాలనీలో బుధవారం లోతట్టు ప్రాంతంలోని ఇల్లు నీట మునిగిపోయాయి. ఇది గమనించిన గ్రామాధికారులు, పోలీస్ వారు చొరవ తీసుకున్నారు. వెంటనే ఎస్సై శివకుమార్ వచ్చి లోతట్టు ప్రాంతాలను పరిశీలించడం జరిగింది. అనంతరం జెసిబి సహాయంతో కాలువలు తీయించి వర్షపు నీటిని సముద్రం వైపు మళ్ళించారు. పోలీసు వారు వాడరేవు గ్రామస్తులకు మంచి సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మత్యకారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ చొరవతో కచ్చా డ్రైనేజ్ ఏర్పాటు



కొత్తపట్నం, మేజర్ న్యూస్: కొత్తపటటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ వెలుపల భాగంలో చేరిన వర్షపు నీరు పారుదల కొరకు జిల్లాకలెక్టర్ తమిమ్ అన్సా రియా ఆదేశాల మేరకు కచ్చా డ్రైనేజ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా పంచాయతీ అధికారి జి.వెంకటనాయుడు తెలిపారు. బుధవారం ఉదయం జెసిబి సహాయంతో హై స్కూల్ వెలుపల కచ్చా డ్రైన్కు పనులు వేగవంతం చేశారు. మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ హైస్కూల్లోని పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం స్థానిక సూర్య దిన పత్రిక విలేకరి కలెక్టర్‌తో పాఠశాల వెలుపల నీరు నిల్వ ఉండకుండా దాన్ని తొలగించే ప్రయత్నం చేయాలని కలెక్టర్ ముందుకు తీసుకుని రావడం జరిగింది.

దాంతో స్పందించిన కలెక్టర్ అన్సారియా ఆ స్థలాన్ని పరిశీలించి నీరు నిల్వ ఉండడం గమనించారు. వెంటనే కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి, తహసిల్దార్ నేను తొలగించే ప్రయత్నం చేయాలని ఆదేశించారు. పని పూర్తి అయిన వెంటనే ఫోటో పంపాలని తెలిపారు. దీనిపై బుధవారం ఉదయం కూడా టెలి కాన్ఫరెన్స్ కలెక్టర్ మాట్లాడినట్టు సమాచారం. వర్షం సైతం లెక్కచేయకుండా కదిలిన యంత్రాంగం జెసిబి సహాయంతో సుమారు అరకిలో మీటర్ మేర ఊరు నుండి వస్తున్న వర్షపునీరు స్కూల్ మీదుగా కాలవ ద్వారా నీరు రాగానే నిల్వ ఉండకుండా చెరువు లోనికి వెళ్లే విధంగా కచ్చా డ్రైనేజ్ ఏర్పాటు చేశారు. ఈ పనులు జిల్లా పంచాయతీ అధికారితో పాటు ఈవో అండి జివి కీర్తి, పంచాయతీ కార్యదర్శి మల్లయ్యలు దగ్గర ఉండి పని పూర్తి చేయించి వెళ్లడం జరిగింది.

## నేడు మోదేపల్లికి రానున్న మంత్రి గొట్టిపాటి

అద్దంకి మేజర్‌న్యూస్: మండలంలోని మోదేపల్లి గ్రామంలో గురువారం జరుగు "పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు" కార్యక్రమానికి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరుకానున్నట్లు కార్యాలయ ప్రతినిధి ప్రకటన ద్వారా తెలిపారు.

ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి కూటమి నేతలు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నేతలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## ఎస్పీ బాలు విగ్రహ స్థల ఏర్పాటుకు వినతి



చీమకుర్తి, మేజరన్యూస్: పట్టణంలో శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీ అభయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహంఏర్పాటుకు అనుమతి కోరుతూ చీమకుర్తి పట్టణంలో పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో గల స్థలం కేటాయింపు కోరుతూ చీమకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ గోపరపు రాజ్యలక్ష్మి చంద్ర గారికి మరియు చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య గార్లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ అభయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. మద్దాళి మాధవ మాట్లాడుతూ 2015 సంవత్సరంలో చీమకుర్తి పోలీస్ స్టేషన్ వద్ద ఘంటసాల విగ్రహాన్ని ఏర్పాటు చేసి జయంతి, వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు డా. మద్దాళి మాధవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరి మనోజ్, కుర్ర ప్రశాంత్, శ్రీధర్ శర్మ,ఆలూరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఆముదం పంటలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి



దొనకొండ, మేజర్‌న్యూస్: రైతులు ఆముదం పంటలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి లక్ష్మి నారాయణ తెలిపారు. రుద్రసముద్రం, మల్లంపేట గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గ్రామంలో సాగు చేసిన ఆముదం, పొగాకు పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. మండలంలో ఈ సంవత్సరం సుమారు 700 ఎకరాల్లో ఆముదం పంట సాగుచేశారాని ఆముదం పంటలో నామాల పురుగు పొగాకులో లద్దె పురుగు వస్తుందని వాటి నివారణకు తగు సలహాలు, సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులు నాసర్ వలి, మురళి, విన్నిబాబు పాల్గొన్నారు.






# ఘనంగా శిద్దా సుధీర్ జన్మదిన వేడుకలు

**వృద్ధాశ్రమాల్లో అన్నదానం, కేక్ కటింగ్ - బధిరుల పాఠశాలలో అన్నదానం**
**200 మంది పేదలకు దుప్పట్ల పంపిణీ - ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటడం**

సూర్యప్రతినిధి, ఒంగోలు: ఏపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్, టిటిడి బోర్డు మాజీ చైర్మన్, యువ నాయకులు శిద్దా సుధీర్ కుమార్ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. గోల్డెన్ గ్రానైట్ జనరల్ మేనేజర్ ఏ.గిరిబాబు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. తాళ్లూరు మండలం గుంటి గంగలోని వృద్ధాశ్రమంలో భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచి అన్నదానం, కాస్మోటిక్ వస్తువులు అందజేశారు. మండలంలోని పాటిమీదపాలెం ప్రభుత్వ పాఠశాలలో మొక్కలునాటారు. స్థానిక ఎస్కెఆర్ బధిరుల పాఠశాలలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి అన్నదానం చేశారు. అనంతరం స్థానిక గంగకాలనీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 200మంది గిరిజన కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గోల్డెన్ గ్రానైట్ జనరల్ మేనేజర్ ఏ.గిరిబాబు, తెదేపా జిల్లా నాయకులు కాట్రగడ్డ రమణయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ కె.రాఘవరావు, మాజీ వైస్ చైర్మన్ కందిమళ్ల గంగాధర్‌రావు, యువనాయకులు బొమ్మిశెట్టి కిరణ్ కుమార్, గ్రంధి శ్రీహరి, నూకల సురేంద్ర, చల్లగాల్ల హనుమంతరావు, గ్రానైట్ వ్యాపారి అశోక్, మండవ ట్రాన్స్‌పోర్టు అధినేత మండవ శీను, మండవ గోపి, గ్రానైట్ బయ్యర్లు జనని, నల్లూరి సత్యనారాయణ, మధు, వెంకట్రావులు పాల్గొన్నారు.

**దర్శిలో జన్మదిన వేడుకలు**

యువ పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్‌కుమార్ పుట్టిన రోజు సందర్భంగా శిద్దా యూత్ ఆధ్వర్యంలో పొదిలి రోడ్ సాయిబాబా గుడిలో పూజలు నిర్వహించారు. శ్రీ షిర్డీ సాయిబాబా ఆశ్రమంలో కేకు కటింగ్ చేసి వృద్ధులకు అన్నదానం చేశారు. శ్రీవెంకటరమణ ఆశ్రమంలో కేక్ కటింగ్ తదుపరి అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో మండాది సుబ్బారావు, బొగ్గవరపు సుబ్బారావు, అచ్చునాల కోటి, కంచర్ల శ్రీను బాబు, కాటేపల్లి వీర, గొనుగుంట శ్రీనివాస్, అనిల్, అజయ్, రవి, లోకేష్, కొండా, ముత్తుకూరి చిరంజీవి పాల్గొన్నారు.



## ఎవరైనా నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం: డిఎస్పీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎవరైనా నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు హెచ్చరించారు. జిల్లాఎస్పీ ఉత్తర్వులు మేరకు ఒంగోలు డిఎస్పి ఆర్.శ్రీనివాసరావు ఒంగోలు టౌన్‌లో ఉన్న వన్ టౌన్, టూ టౌన్, తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లను బుధవారం తాలూకాపోలీస్ స్టేషన్‌కు పిలిచి కౌన్సిలింగ్ నిర్వహించారు. డిఎస్పీ షీటర్ల యొక్క జీవనాధారం, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కౌన్సిలింగ్లో డీఎస్పీ మాట్లాడుతూ రౌడీ షీటర్‌లో ఎవరైనా సరే ఈరోజు నుంచి గొడవల్లో కానీ, దందాలలో కానీ పాల్గొంటే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, మంచి జీవితాన్ని గడపాలని, ఎక్కడైనా గొడవల్లో జరుగుతుంటే అక్కడి నుండి దూరంగా వెళ్లాలని ఏదైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని, మరల ఏదైనా గొడవల్లో పాల్గొంటే పిడియాక్టు కింద కేసులు నమోదు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిఎస్పీ వెంట ఒంగోలు టౌన్ సిఐలు నాగరాజు, శ్రీనివాసరావు, అజయ్ కుమార్ సిబ్బంది ఉన్నారు.




# భారీ వర్షాలకు పొంగిన పెళ్ళూరు చెరువు

-భారీ వర్షాలకు పొంగిన పెళ్ళూరు చెరువు
-నీటితో పాటు బయటకు వెళ్లిపోయిన చేపలు, రూ.3లక్షలు నష్టం
-పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారీ వర్షాల వలన ఒంగోలు మత్స్య సహకార సంఘం పరిధిలోని పెళ్లూరు చెరువులో నీరు పొంగిందని, ఈ క్రమంలో నీటితో పాటు చేపలు కూడా వెళ్ళిపోవడం వలన సుమారు మూడు లక్షల రూపాయల నష్టం వచ్చినట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ చెరువు ఇన్ లెట్ కాలువ ద్వారా బయటకు పోతున్న మత్స్య సంపదను కాపాడుకునేందుకు కాలువలో రైతులు ఏర్పాటు చేసిన ఇనుప వలలు కూడా దెబ్బతిన్నట్లు ఆయన చెప్పారు. పరిస్థితిని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా దృష్టికి తీసుకు వెళ్ళగా, ఆమె ఈఇన్‌లెట్ కాలువను సందర్శించి దెబ్బతిన్న మెష్, వలలను పరిశీలించారు. రైతులకు మరింత నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట మత్స్యశాఖ డెవలప్మెంట్ ఆఫీసర్ రవి, ఇతర అధికారులు ఉన్నారు.



# వెలిగొండ ప్రాజెక్టు సందర్శిస్తా

- ప్రాజెక్టు పూర్తిస్థాయి నిర్మాణానికి తగిన నిధులు అందించేందుకు కృషి చేస్తాం
- సిపిఐ బృందానికి ఇరిగేషన్ శాఖ మంత్రి రామానాయుడు హామీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును త్వరలో సందర్శిస్తానని, నిర్వాసితులతో నేరుగా మాట్లాడి వెలుగొండ ప్రాజెక్టు పూర్తిస్థాయి నిర్మాణానికి తగిన నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని సిపిఐ బృందానికి ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ ఆధ్వర్యంలో గెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించాలని కోరుతూ సిపిఐ బృందం బుధవారం విజయవాడలోని ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ మాట్లాడుతూ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలోని 36 మండలాలకు కరువు తీరిగే అవకాశం ఉందన్నారు. అలాగే పది లక్షల మంది ప్రజానీకానికి తాగునీరు సమస్య పరిష్కారమవుతుందన్నారు. అలాగే 11ముంపు గ్రామాలనుండి 7500 మంది నిర్వాసితులు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది అన్నారు. ఆర్అండ్ఆర్ పై నిర్వాసితులకు చెల్లించేందుకు రూ 1000 కోట్లు అవసరం అవుతాయని ఈ పాట వెక్కి ప్రభుత్వ అధికారులు గుర్తించారు అన్నారు. గత వైసిపి ప్రభుత్వాల అధికారంలో ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురైంది అన్నారు. 251 లో శ్రీశైలం ప్రాజెక్టు నీరు మొదటి టెన్నల్ ద్వారా రిజర్వాయర్ లీకేజీ నీరు ప్రకాశం జిల్లాకు తాకిందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు మొదటి టెన్నల్ ద్వారా రిజర్వాయర్‌కు నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు అన్నారు. అలాగే ఏడాది నాగార్జునసాగర్ కుడి కాలవ ద్వారా కేవలం ఆరుతడి పంటలకు మాత్రమే నీరు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ప్రకాశం జిల్లా చివరి భూముల వరకు పూర్తిస్థాయిలో సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనికి స్పందించిన మంత్రి రామానాయుడు మాట్లాడుతూ త్వరలో వెలుగొండ ప్రాజెక్టును సందర్శిస్తానని, నిర్మాణ పనులు పూర్తిగా పరిశీలిస్తానని, నిర్వాసితులతో మాట్లాడతానని, ప్రాజెక్టు నిర్మాణానికి పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ప్రకాశం జిల్లా చివరి భూముల వరకు సాగర్ జలాలు సాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, కార్యదర్శివర్గ సభ్యులు కే. వెంకట్రావు, ఏపీ రైతు సంఘం ప్రకాశం జిల్లా కార్యదర్శి కే. వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోవిలంపాడులో హైవే గుత్తేదారుల నిర్వాకంతో ఇళ్లలో నీరు

- పరిశీలించిన తహశీల్దార్ మంజునాథరెడ్డి -



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో తీవ్రవాయు గుండం ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాలలో వర్షాభావ పరిస్థితులను బుధవారం తహశీల్దార్ డి.మంజునాధరెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని కోవిలంపాడు గ్రామంలో ఇటీవల జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా హైవేకాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా గ్రామసర్పంచ్ ఖాదరబిబుజ్జి, గ్రామస్థులు ముందుగా పంటపొలాల్లో నీరు చెరువుకి పోయేవిధంగా కాలువ పూడికతీత చేపట్టిన తరువాత డ్రైనేజి కాలువలు నిర్మించాలని పలుమార్లు అడిగినా గుత్తేదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి అడ్డగోలుగా డ్రైనేజ్ కాలువలు నిర్మించారు. హైవేగుత్తేదారుల నిర్వాకంతో రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు నీరుడ్రైనేజీలు నిండి ఇళ్లలోకి ప్రవేశించడంతో గ్రామస్థులు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు వెంటనే తహశీల్దార్ మంజునాధరెడ్డికి సమాచారం అందించారు.

ఈ సందర్భంగా తహశీల్దార్ గ్రామానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించి వెంటనే ప్రొక్లైయినరుతో వర్షంనీరు చెరువులో వెళ్ళేవిధంగా ఏర్పాటు చేశారు. అదేవిధంగా మండలంలోని ఉప్పలపాడు సమీపంలో పీరుమోటు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న ఔక్కలవాగు, మండలంలోని పలుగ్రామాలలో పరిస్థితులను తహశీల్దార్ పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మంజునాధరెడ్డి వెంట రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

## విజయ్‌కి అభినందనలు తెలిపిన తెదేపా శ్రేణులు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మాజీమంత్రి వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనందబాబుకు అనునిత్యం వెంట ఉంటూ ఆయన కార్యకలాపాలను ఎప్పటికప్పుడు సమీక్షించే ఆయన పర్సనల్ అసిస్టెంట్ నక్కా విజయ్ జన్మదిన వేడుకలు గుంటూరులోని శాసనసభ్యులు ఆనందబాబు క్యాంపు కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిగాయి.ఈ వేడుకలను శాసనసభ్యులు ఆనందబాబు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరగడం విశేషం.ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు, యువజన నాయకులు,యువజన కార్యకర్తలు తరలివచ్చి విజయ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాసనసభ్యులు ఆనందబాబు మాట్లాడుతూ విజయ్ తనకు,తన కార్యకలాపాల పర్యవేక్షణకు అసిస్టెంట్ గా వచ్చిన నాటి నుండి అనుక్షణం పార్టీ కార్యకలాపాలను సమీక్షిస్తూ తన విజయంలో కీలక పాత్ర వహించారని ప్రశంసించారు.ఇదే విధంగా విజయ్ సహకారం పార్టీకి అన్ని వేళల అండగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక కృషి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: అన్ని వర్గాల ప్రజలు పార్టీలకతీతంగా సహకరించాలని గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని సర్పంచ్ సూరిపోగు రాజమ్మ ఆంథోని అన్నారు. బుధవారం మండలంలోని నల్లమడుగుల సచివాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో అన్నివర్గాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని అదేవిధంగా ప్రతిఒక్కరు పార్టీలకతీతంగా సహకరించాలని అన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధిహామీ పథకం కింద చేపట్టవలసిన పనుల గురించి చర్చించారు. అనంతరం పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా గ్రామ స్థల సలహాలు, సూచనలతో పనిచేసి నల్లమడుగుల పంచాయతీని ఆద ర్శ పంచాయతీగా అభివృద్ధి చేయ డానికి కృషిచేస్తామని తెలిపి నాయకులు గ్రామస్థుల సలహాలు సూచనలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూ రిపోగు రాజమ్మ ఆంథోని, ఎంపిటిసి ముడుమాల ఆర్. నారాయణరెడ్డి, గ్రామపె ద్దలు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## వర్షాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలి



దర్శి, మేజర్‌న్యూస్: రైతులు సాగు చేసిన పంటలు వ్యవసాయ అధికారులు సూచనలు సలహాలు పాటించాలని ఎడి బాల కృష్ణ నాయక్ కోరారు. మండలంలోని రామచంద్రాపురం గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో గ్రామసభ బుధవారం జరిగింది.అనంతరం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎడి బాలకృష్ణ నాయక్ రైతులకు కొన్ని సూచనలు చేశారు. ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీల గురించి వివరించారు. రైతులకు సబ్సిడీ పట్టలు, మినీ ట్రాక్టర్ సబ్సిడీ, పైపులు, సబ్సిడీ విత్తనాలు గురించి వివరించారు. ఈ కార్యక్ర మంలో దర్శి మండల అగ్రికల్చర్ ఆఫీసర్ బాలకృష్ణ నాయక్, పార్లమెంట్ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు నాయక్, రైతులు మేడం శ్రీనివాస రెడ్డి, ఆవుల సుబ్బారావు, ఆంజనేయులు, కృష్ణ పాల్గొన్నారు.

## పొంగుతున్న ఏర్లు, వాగులు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ముసురు పట్టి కురుస్తున్న వర్షాల వల్ల ఉలవపాడు మండలంలోని ఏర్లు వాగులు దండిగా ప్రవహిస్తున్నాయి. మన్నేరు, ఉప్పుటేరు,ఎలికేరు తోపాటు చిల్లా కాలువ వాగుకు దండిగ నీరు చేరింది. ఉప్పు టేరుకు వరద నీరు రావడంతో మండలంలోని బద్దిపూడి, భీమవరం,ఎల్.రాజుపాలెం, కె.రాజుపాలెం చెరు వులకు నీటి ప్రవాహం జోరుగా సాగుతుంది. లింగసముద్రం మండలంలోని చిన్న పవని వద్ద ఉప్పుటేరుపై ఉన్న దిగువ ఉప్పుటేరు ఆన కట్ట వ్యవస్థ కింద ఈ చెరువులో ఉన్నాయి. వర్షం కొనసాగుతుండటంతో ఉప్పుటేరు కాలువకు గండి పడతా యనే అనుమానంతో బుధవారం సాయంత్రం ప్రాజె క్టు నుంచి చెరువులకు నీటి సరఫరా నిలిపివేశారు. అయినా స్థానిక వర్షాల వల్ల ఈ చెరువులకు కొంత నీరు వస్తుంది. ఆనకట్ట వ్యవస్థ నుంచి నీటిని ఉప్పుటేరు దిగువకు వదిలి వేశారు. దీంతో ఉప్పుటేరు నీరు బద్దిపూడి వద్ద మన్నేరులో కలుస్తుంది. దిగువ మన్నేరు ప్రాంతంలో నీరు దండిగా ప్రవేశి స్తుంది.



భీమవరం వద్ద మన్నేరుపై ఉన్న కరేడు ఆన కట్ట వ్యవస్థ నుంచి నీటి ప్రవాహం కరేడు చెరువు, చాకిచర్ల చెరువు, పెద్దపట్టపుపాలెం చెరువులకు లాభం అయింది. ఎలికేరు ఉధృతంగా ప్రవహించడంతో కృష్ణాపురం వద్దనున్న ఆనకట్ట ద్వారా చాగొల్లు పెద్ద చెరువుకు దండిగ నీరు వస్తుంది. వర్షాధార చెరువులైన వీరేపల్లి రామాయపట్నం, సుబ్బ రాయుడు సత్రం, సీతమ్మ చెరువు, కృష్ణాపురం చెరువులకు కొంత నీరు చేరిం ది.అలాగే చిల్లాకాలువ వాగులో దండిగా వాన నీరు రావడంతో కొల్లూరుపాడు, మన్నేటికోట, ఉలవపాడుకు చెందిన కొన్ని పల్లపు భూములు జలమయమయ్యాయి.

## ఇంటర్ కాలేజ్ ఈవెంట్ సెలక్షన్స్‌కు ఆహ్వానం

వేటపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఒంగోలు వారి ఆధ్వర్యంలో బిబిహెచ్ కాలేజ్ వేటపాలెం నందు ఇంటర్ కాలేజ్ ఈవెంట్ సెలక్షన్స్‌లో భాగంగా బ్యా డ్మింటన్ యువతీ యువకులు, వెయిట్ లిఫ్టింగ్ యువతీ యువకులు బెస్ట్ ఫిజిక్ సంబంధించిన సెలక్షన్ జరుగునని బిబిహెచ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జి.ఆదిలక్ష్మి ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. బ్యాడ్మింటన్ విభాగం ఈ నెల 19, 20వ తేదీలలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ఈ నెల 25, 26 తేదీలలో జరుగునని ఆమె తెలిపారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ అనుబంధ కళాశాలలో డిగ్రీ, పీజీ, బీఈడీ, ఫార్మసీ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఈ ఎంపికకు అర్హులని



తెలిపారు. ఈ ఎంపికలో పాల్గొనదలచిన వారు వారి గుర్తింపు కార్డు, ప్రిన్సిపల్ లెటర్‌తో ఈనెల 18వ తేదీ లోపు బిబిహెచ్ కాలేజ్ నందు తమ పేర్లు నమోదు చేయించుకోవలసినదిగా ఆమె తెలిపారు.

## ఎడతెరపి లేని వర్షం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేని వాన్ను వర్షం కురుస్తుంది అన్ని గ్రామ ప్రాంతాల్లో అన్ని చిత్తడిగా మారాయి స్థానిక బస్టాండ్ సెంటర్లో సైడ్ కాలువ లేక నీరు రోడ్డుపై నిలబడి నందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విలీన గ్రామాల్లోని రోడ్ల పరిస్థితి అధ్వానంగా మాట్లాడుతూ ప్రజలు నడకకు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. వెలిగండ్ల మండలంలో ఈ వర్షాలకు ఖరీఫ్ సాగు వేసిన పంటలు వర్షాలకు కళకళలాడుతున్నాయి. మండలంలో వరి, సజ్జ, పొగాకు, కంది, మినుము వేశారు. గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి కంది వరి మినుము పంటలకు మంచి మేలు చేసుంది పొగాకు నాట్లు మరింత దూరం అందుకున్నవి. ఒక సజ్జ పంటకు మాత్రము



కొంతమేర ఇబ్బంది కలుగుతుంది కోత దశలో వచ్చిన సజ్జకు ఈ వర్షం వల్ల కొంత మేర నష్టం వాటిల్ల ప్రమాదం ఉంది. వర్షం మరో మూడు రోజులు ముసలు పట్టినచో సజ్జ గింజలు ర్యాలీ రంగు మారిపోయి తీవ్ర నష్టం జరుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. బుధవారం వెలిగండ్లలో 58 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## ఆహారంపై విద్యార్థులకు అవగాహన

వేటపాలెం, మేజర్‌న్యూస్: ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా వేటపాలెం మండల ప్రాథమిక పాఠశాల (పడమర) నందు పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆహారంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు డా.దివి పవన్ చక్రవర్తి మాట్లాడుతూ ఆకలి పోషకాహారాల లోపాలపై చర్య తీసుకోవడానికి ఈరోజు యావత్ ప్రజలు చర్చించవలసిన అవసరం ఉందని అన్నారు. అదేవిధంగా ఆహారం భద్రత విషయంలో, పౌష్టికాహార విషయంలో చిన్నారులకు చిన్న వయసులోనే అవగాహన కల్పించాలని అన్నారు. విటమిన్స్ గల ఆహారాన్ని పిల్లలకు అందజేయడం వల్ల వారిలో తెలివితేటలు, మానసిక వికాసం, మనో వికాస అభివృద్ధి కలుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ 'మెరుగైన





జీవితం మెరుగైన భవిష్యత్తు కోసం ఆహారం హక్కు' అనే నినాదంతో భారతదేశం ఈ సంవత్సరం ముందుకు వెళుతుందని భావితరాలకు ఆహార భద్రత విషయంలో మెలకువలు తెలిపి, పోషకాహారాల లోపాలపై చర్యలు తీసుకోవాల్సి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు శేఖర్ బాబు, నాగాంజనేయులు, మస్తాన్ రెడ్డి, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు రవి కుమారి, గిరిజాకుమారి, స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం సభ్యుడు సోమయ్య మృతి

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కండ్లగుంట గ్రామానికి చెందిన సిపిఎం సభ్యుడు కాకాని సోమయ్య అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు సమాచారం తెలుసుకున్న సిపిఐఎం జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు పలువురు సోమయ్య మృతదేహాన్ని సందర్శించి సిపిఎం జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. సోమయ్య 1978లో పార్టీ సభ్యుడుగా చేరారని తెలిపారు. సోమయ్య గ్రామంలో కూలీపోరాటాలు భూసమస్యలు పేదలకు ఇంటి స్థలాలకోసం పోరాడారన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని ఆకుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందన్నారు. నివాళు



లర్పించిన వారిలో సిపిఎం కంట్రోల్ కమీషన్ చైర్మన్ రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య, సిపిఎం జిల్లాక మిటీ సభ్యులు జె జయంతిబాబు, ఆ పార్టీ జిల్లాకార్యవర్గ సభ్యులు ఎస్‌కె మాబు, సిపిఎం మండలకార్యదర్శి టి. శ్రీకా ంత్, నాయకులు జి. బసవపున్నయ్య, కాకాని సుబ్బారావు, యు. వెంకటేశ్వర్లు, సురేష్, కె. శ్రీను, ఇజ్రాయల్,

## బీజేపీని మర్చిపోయిన కూటమి ప్రభుత్వం

**- బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుబ్బారావు**



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్య క్రమం తెలుగు దేశం పార్టీ జనసేన పార్టీ కలిసి చేస్తున్న కార్యక్రమంలో బిజెపి పార్టీని మర్చిపోయారని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంకె సుబ్బారావు బుధవారం ఒక ప్రకటన ద్వారా అసంతృప్తి వ్యక్తం చేశారు. సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు గ్రామ డెవలప్మెంట్ కోసం జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులతో పండగ చేసుకుంటూ కనీసం శిలాఫలకాలపై ప్రధానమంత్రి మోడీ చిత్రపటం శిలాఫలకంపై వేయకపోవడం సిగ్గుచేటని సుబ్బారావు ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో ఏ కార్యక్రమం జరిగిన ప్రోటోకాల్ పాటించాలని సుబ్బారావు కోరారు.

## వివాహ వేడుకలో తెలుగు తమ్ముళ్లు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన మందటి శ్రీనివాసరెడ్డి, అన్న కుమార్తె వరలక్ష్మిని హనుమంతునిపాడు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు సాని కొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గాయం రామిరెడ్డి చీకటి వెంకటసుబ్బయ్య, యల్నాటి ప్రభుదాస్, సుమిత్ర తిరుపతిరెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై వర్షపు నీటిని అధికారులు పరిశీలన



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వలన మండల పరిధిలోని హనుమంతపురం ఎస్సీ కాలనీ నుండి కొత్తపల్లి ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం వరకు మధ్యలో 4 అడుగులు లోతు వాగులా రోడ్డుకి వస్తుండగా అటు ఇటు వెళ్ళలేని పరిస్థితికి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్న తరుణంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి దృష్టికి ఎస్సీ కాలనీలో ప్రజలు తీసుకువెళ్లడంతో, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల రెవెన్యూ అధికారి దిలీప్‌ని పిలిపించి పరిశీలించి బ్రిడ్జ్ నిర్మానిస్తామని తగిన చర్యలు తీసుకుంటాం అని ప్రజలకి హామీ ఇచ్చారు. వీఆర్‌ఏలను వాగుల దగ్గర కాపలా ఉంచి మోటార్ సైకిళ్లు ప్రజలను వాగు లోకి దిగకుండా జాగ్రత్తగా ఉండాలని ఆదేశించడం జరిగినది. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు, అధికారులు పాల్గొన్నారు

## ఏవో ఆధ్వర్యంలో బలిజేపల్లిలో పొలంబడి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: పొలంపిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని బలి జేపల్లి,అబ్బనగూడవల్లి, వరహాపురం గ్రామాలలో పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మం డల వ్యవసాయాధికారి చందోలు సునీత మాట్లా డుతూ అధిక ఎరువులు మరియు అధిక పురుగు మం దులు వాడ డం వలన జరిగే నష్టాలు గురించి రైతులకు వివరించారు. సేంద్రియ వ్యవసాయం వలన కలిగే లాభాలు తెలి యచేసారు. సమగ్ర పోషక యజమా న్య పద్ధతులు వివరి ంచారు. కార్యక్రమంలో వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

## వరి పంటలో సస్యరక్షణ చర్యలు తీసికోవాలి



నగరం, మేజర్ న్యూస్ : ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో వరి పంటలో పురుగులు తెగుళ్ళు సమగ్ర సస్యరక్షణ చర్యలు తీసికోవాలని స్థానిక మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు అన్నారు. బుధవారం మండల పరిధి లోని అల్లపర్రు, మంత్రిపాలెం గ్రామాల్లో పొలం పిలు స్తోంది కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పెట్టుబడి తగ్గించి ఆరోగ్యవంతమైన పంట పండించవచ్చని, వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా అందించే పథకాలపై రైతులకు రమేష్‌బాబు అవగా హన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధి కారి కె. నాగశ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకు లు ఎం. పూజ, ఎం. ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

## అయినముక్కల, దోర్నాల గ్రామాలలో పొలం పిలుస్తుంది



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల మండలం లోని అయినముక్కల, దోర్నాల గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహి చడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ 25శాతం రాయితీపై శనగ జెజి11 రకము, మండలానికి 50క్వింటాలు మంజూరు అయినట్లు తెలిపారు. కావలసిన రైతులు రైతు సేవా కేంద్రం నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, వి.హెచ్.ఎ.సుస్మిత, వి.ఏ.ఏ. శివ నాయక్, విశ్వనాథ్, పార్వతి బాయి, రైతులు పాల్గొన్నారు.

## నాగేళ్ళముడుపు, జగన్నాధపురం గ్రామాలలో 'పొలం పిలుస్తోంది'



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వ్యవసాయ విస్తరణ కార్యక్రమం నాగేళ్ళముడుపు మరియు జగన్నా ధపురం గ్రామాలలో నిర్వహించడం జరిగినది. కార్యక్ర మంలో భాగంగా టి.వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ 3 రోజుల నుండి కురుస్తున్న వర్షా లకు, పత్తి, మిరప, పొగాకు, కంది పంటలలో చేపట్ట వలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. అందులో భాగంగా పంటలో నిలబడిన నీటిని దారులు లేదా చిన్న చిన్న కాలువలు ద్వారా బయటికి తీసివే యా లని తగు సలహాలు, సూచనలు తెలిపారు. కార్యక్రమం లో జగన్నాధపురం సర్పంచ్ గంటా వెంకట్ రెడ్డి, గ్రామ ప్రజా ప్రతినిధులు, డిపార్ట్మెంట్ స్టాఫ్ భూపాల్, వెంకట సుబ్బమ్మ, పుణ్యవతి, రైతులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జేసీ



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని కొమరోలు తాసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం నాడు స్థానిక జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డు రూమ్, సర్వేయర్ రూమ్, రెండు కంప్యూటర్ కార్యాలయాలు, తాసిల్దార్, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే గదులను పరిశీ లించి సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రధానంగా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సిటిజన్ చార్ట్ ,నోటీస్ బోర్డు విధిగా ఏర్పాటు చేసి ఉంచాలని, రికార్డ్ రూమ్‌లో ఇండెక్స్ ప్రకారం రికార్డులు ఉండేలా అమర్చి ఉంచాలని, అలాగే సర్వే రూమ్ కూడా ఎఫ్ఎంబిలు తదితర రికార్డులను చక్కపరచుకోవాలని, కంప్యూటర్ రూమ్లలో రికార్డులను సక్రమంగా అమర్చుకొని ఉంచాలని సూచిం చారు. అలాగే మార్కాపురం సబ్ కలెక్టర్ సందీటి వెంకట త్రివినాగ్‌తో మాట్లాడుతూ తాను గతంలో తెలియజేసిన విధంగా డివిజన్లోని అన్ని మండలాలలో తాసిల్దార్ కార్యా లయాల మౌలిక వసతులు, మిగతా ఏర్పా ట్లను అన్నిటిని పరిశీలించి చక్కబెట్టాలని సూచించారు. అనంతరం తాసి ల్దార్ భాగ్యలక్ష్మి, ఎంపీడీవో మస్తాన్వలి, ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ లతో, మండలంలోని పరిస్థితు లు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని శానిటేషన్ పరిస్థితు లపై ఇఒఆర్డి బ్రహ్మయ్యను అడిగి తెలుసుకుని మండ లంలో ఎటువంటి శానిటేషన్ సమస్యలు లేకుండా చూసు కోవాలి అని సూచించారు. కార్యక్రమంలో స్థానిక కార్యాల య సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

## పొంగి ప్రవహిస్తున్న వాగులను పరిశీలించిన తాహశీల్దార్ ఆదిలక్ష్మి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మంగ మూరు నల్లవాగు, మాచవరం సమీపంలోని ఈనగలేరు బ్రిడ్జిలు వద్ద భారీ వర్షాలకు నీరు రహదారులపై ప్రమాద స్థాయిలో నీరు ప్రవహించడంతో బుధవారం తహసీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి, వీఆర్వోలు సుధాకర్ రావు హనుమంత రావులు వీఆర్ఏలు, పోలీస్ బృందం తగు జాగ్రత్తల్లో భాగం గా పరిశీలించారు. మద్దులూరు పంచాయతీ మాచవరం సమీపంలోని ఇనగలేరు బ్రిడ్జి వద్ద భారీ వర్షాలకు నీరు పుష్కలంగా చేరుకున్నది. అదేవిధంగా మంగమూరు ఒంగోలు గ్రామాల మధ్య నల్ల వాగు వద్ద భారీ వర్షాలకు నీరు రహదారిపై చేరు కోవడంతో ఒంగోలు మంగమూరు మధ్య రాకపోకలు నిలిచిపోయినవి. సంతనూతలపాడు, ఒంగోలు తాలూకా పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది. ఈ రెండు వాగుల వద్ద బందోబస్తును చేపట్టారు. మాచవ రం, అనకర్లపూడి గ్రామాల సమీపంలో వాగులలో భారీ వర్షాలకు నీరు చేడుకోవడంతో ఒంగోలు నుండి కొండేపి వెళ్లి వాహనాలు మద్దులూరు వరకే నడుస్తున్నాయి.

## దీపావళి మందులు విక్రయదారులు భద్రత ప్రమాణాలు పాటించాలి



దర్శి, మేజర్‌న్యూస్: దీపావళి టపాసులు అమ్మే విక్రయదా రులు భద్రత ప్రమాణాలు పాటించాలని దర్శి డి.ఎస్.పి లక్ష్మి నారాయణ కోరారు. దర్శి డిఎస్పి కార్యాలయంలో విక్రయ దారులుతో బుధవారం సమావేశం నిర్వహించారు. డిఎస్పి లక్ష్మి నారాయణ, సిఐ రామారావు, ఎస్ఐ మురళీ మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, మున్సిపల్ కమిషనర్ మహేష్ ఫైర్ అధికారి, దర్శి తహసీల్దార్ శ్రావణ్‌లు దర్శి పట్టణంలో దీపావళి పండుగ సందర్భంగా క్రాకర్స్ షాపులు ఏర్పాటు చేసే షాప్ ఓనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో షాపుల యజమానులు తీసుకోవలసిన లైసెన్సులు, జాగ్రత్తలు ఇతర తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యలను వివరించారు.

## భైరవకోనలో ఉధృతంగా జలపాతం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తుఫాన్ ప్రభావంతో గతరెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రసిద్దిగాంచిన ప్రముఖ పర్యాటక క్షైవక్షేత్రమైన భైరవకోన జలపాతం ఉధృతంగా జలపరవళ్లతో జలకళశోభ సంతరించుకుంది. భైరవకోన జలపాతం వద్ద రెండుకొండల మధ్య పైనుండి కిందకు ఉధృతంగా వచ్చిపడుతూ దేవస్థానంల వద్ద సుమారు రెండు, మూడు అడుగులమేర నీరు ప్రవహిస్తోంది. ఈ సందర్భంగా కనిగిరి ఆర్డీఓ జి.కేశవర్ధనరెడ్డి, తహశీల్దార్ మంజునాధరెడ్డి, పోలీసు సిబ్బందితో కలిసి పరిశీలించి పలుసూచనలు చేశా రు. అదేవిధంగా భైరవకోన వెళ్లే రహదారి మధ్యలో కల్వర్టు లపై ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు కారణంగా భైరవకోన ఇఓ వంశీకృష్ణారెడ్డి, దేవస్థానం సిబ్బంది స్థానిక యస్ఐ ఆర్.సుమ న్‌కు సమాచారం అందించగా యస్ఐ పోలీసు సిబ్బంది రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధి కారులు మాట్లాడుతూ భైరవకోనలో ఉధృతంగా నీరు ప్రవ హిస్తున్నం దున ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున భక్తులు, పర్యా టకులు రాకుండా ఉండాలని సహకరించాల ని తెలిపారు.

# స్వయంగా రంగంలోకి దిగిన మున్సిపల్ కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘం పరిధిలోని లోతట్టు ప్రాంతాలలో మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి పర్యటించారు. తూఫాన్ నేపథ్యంలో వెన్నెలకంటి నగర్, శారదా పూరి కాలనీ, రాజీవ్ గాంధీ కాలనీ నందు నిలిచిన వర్షపు నీటి తరలింపు ప్రక్రియను పర్యవేక్షించారు. నీరు తరలింపు వేగవంతం చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున యాంటి లార్వాల్ పిచికారి చేయాలన్నారు. అనంతరం 8 వ వార్డు మల్లిఖార్జున బృందావనం స్మశాన వాటికను సందర్శించారు విపరీతంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు, కర్మ కాండలకు వచ్చే ప్రజలకు స్నానాలకు నీటి వసతి లేనందున అవసరమైన ఏర్పాట్లు చేయాలనీ ఇంజనీరింగ్ విభాగం వారికి సూచించారు.అనంతరం పలు వార్డులలో పర్యటించి పారిశుద్యం గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గృహ యజమానుల వద్ద నుండి తడి,పొడి హానికర వ్యర్థాలను విధిగా ప్రతిరోజు తప్పక వేరు చేసి మాత్రమే సేకరించాలని అన్నారు.బ్లాక్ స్పాట్స్ ని నిత్యం పరిశీలించి క్లియర్ చేయాలని ఆదేశించారు. అనంతరం పలు వార్డులలో పర్యటించారు ఎక్కడ కూడా పారిశుద్యం విషయంలో అలసత్వం వహించకూడదని సిబ్బందికి సూచించారు. డ్రైనేజీలలో నీరు నిలువ లేకుండా పూడికతీత పనులు నిత్యం చేయాలని అన్నారు. తడి, పొడి చెత్త,హానికర వ్యర్థాలను వేరు చేసిన తర్వాతే గృహ యజమానుల వద్ద నుండి సేకరించాలన్నారు. లోతట్టు ప్రాంతమైనందున అధిక వర్షాల కారణంగా గృహాల మధ్యలో నిలిచిపోయిన వర్షపు నీటిని పరిశీలించారు, వాటిని తరలించే విషయమై సిబ్బంది తో మాట్లాడారు. ఆ ప్రాంతమంతా పరిశీలించి అక్కడ వున్న ప్రజలతో మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరలో నిలిచిన నీటిని తరలిస్తామన్నారు. ఆయన వెంట ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది, ప్రజారోగ్య విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పులు బాధతో యువకుడు ఆత్మహత్య



దర్శి, మేజర్‌న్యూస్: అప్పుల బాధతో యువకుడు ఆత్మ హత్య చేసుకున్న సంఘటన దర్శిలో జరిగింది. దర్శి మండలం కొత్త వెంకటాపురం గ్రామానికి చెందిన జంకల హరిచంద్ర రెడ్డి (40) సాగర్ కాలువలో దూకి ఆత్మ హత్య చేసుకున్నాడు.కొత్త వెంకటాపురం గ్రామానికి చెంది, పొదిలి ముత్తూట్ ఫైనాన్స్ నందు మేనేజర్‌గా పని చేస్తూ పొదిలి పట్టణము, దర్శిలో ఎక్కువమ ంది దగ్గర అప్పులు చేసి అప్పులు తీర్చలేక రాత్రి సాగర్ కాలంలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కొత్తపాలెం సమీపంలో సాగర్ కాలంలో బుధవారం శవం తెలింది. సంఘటన స్థలాని ఎస్ఐ మురళీ పరిశీలించారు. మృతిని భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గ్రామంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: గత మూడు రోజుల నుంచి కురుస్తున్న తుఫానుకు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శ్రీయుత కలెక్టర్ అందించిన సందేశాన్ని గుడిపాటిపల్లి గ్రామ ప్రజలకు సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం తెలియజే శారు. ఈ సందర్భంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ కనిగిరి నియో జకవర్గం నాయకులు కటికల వెంకటర త్నం మాట్లాడుతూ నిరంతరం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ తుఫాను గురించి ప్రజలను అప్రమత్తం చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజ లందరూ వారి వారి పరిసరాలలో అప్ర మత్తంగా ఉంటున్నారని అన్నారు. అవస రమైతే తప్ప ప్రజలందరూ బయటకు రావద్దని ఆయన తెలియజేశారు. కార్యక్ర మంలో నాయకులు గోన బర్నబాస్, విద్యా కమిటీ చైర్మన్ గోన విజయ్ కుమార్, దేవదానం, ప్రసాదు, కిరణ్, షద్రక్ తదితరులు పాల్గొన్నారు.

### వైద్యశాఖ మంత్రి సత్యకుమార్‌ని కలిసిన కాశిరావు దంపతులు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్ర దేశ్ సచివాలయం బుధవారం ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను పెద్ద దోర్నాలకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ రాగులకొల్లు లావణ్య కాశీరావు దంపతులు బుధవారం అమరావతి సచి వాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

## చింత రామారావును పరామర్శించిన మంత్రి గొట్టిపాటి



సంతమాగులూరు, మేజర్‌న్యూస్: మండలం లోని వెల్ల లచెరువు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు చింత రామారావు సతీమణి శ్రీదేవి అనారోగ్య కారణాలతో బుధవారం మృతి చెందగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆమె మృతదేహాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు వాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వైవి, విజయసాయిరెడ్డిలను కలిసిన పోశం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, వి.విజయసాయిరెడ్డిలను రాష్ట్ర వైకాపా సం యుక్త కార్యదర్శి,తాళ్లూరు మాజీ ఎంపీపీ పోశం మధు సూదనరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ వెన్నపూస వెం కటరెడ్డి బుధవారం తాడేపల్లి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసం దర్భంగా దర్శి నియోజ కవర్గంలో పార్టీ పరిస్థి తులను వారికి వివరించారు. దర్శి లో పార్టీకి, నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసా దరెడ్డి కుటుంబం అండగా ఉంటుం దని అన్నట్లు తెలిపారు. బూచేపల్లి కుటుంబా న్ని ప్రోత్స హిస్తూ, వారికి సహకరించా లని సూచించారు. ఈ కార్య క్రమంలో సొసైటీ మాజీ చైర్ పర్సన్ కుమ్మిత జయ రామిరెడ్డి, నాయకులు సంగు కొండారెడ్డి పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై మాధవరావు



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: గత మూడు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తుం డగా నేడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ హెచ్చరించినందున మండల ంలో ప్రజలందరూ అప్రమ త్తంగా ఉండాలని చిన్నారులను కరెంటు స్తంభాల వద్ద తిరగకుండా జాగ్రత్తలు పాటించాలని అవసరమైతే తప్ప బయటకు రాకుండా సురక్షితమైన భవనాల్లో ఉండాలని ఎస్సై కే.మాధవరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# అధ్వానంగా ఆర్టీసీ బస్టాండ్

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం ఎప్పుడు చేపడతారు. అద్వా నంగా ఆర్టీసీ బస్టాండ్ గుంతలమయంగా మారిన దోర్నాల ఆర్టీసీ బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆధు నికీకరణపై నీలినీడలు మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం ఎప్పుడు చేపడతారు. రానురాను బస్టాండ్ గురించి అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ప్రయాణికుల అవస్థలు వర్ణ నాతీతంగా మారా యి. పెద్ద దోర్నాల మీదగా ప్రతీ రోజు వందల బస్సులు కర్నూల్, ఆత్మకూర్, రాయచూర్, గుంటూరు, విజయవాడ మహా పుణ్యక్షేత్రం శ్రీశైలం, మహానంది అనేక ప్రాంతాలకు తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటాయి. కానీ బస్టాండ్ తలరాత మారక పోవడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతూ ప్రయాణం సాగిస్తున్నారు.

**తిష్టవేసిన సమస్యలు**

బస్టాండ్ ఆవరణలో దాతలు నిర్మించిన చిన్న షట్టర్ తప్పకనిల్వ నీడ లేక కనీసం కూర్చోవడానికి సైతం కుర్చీలు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో నీరు పోవడానికి దారి లేక బస్టాండ్ ఆవరణలోనే నిలిచి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో బస్సు డ్రైవర్లు బస్టాండ్‌లోకి రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో బస్సు డ్రైవర్లు బయట నుంచి బయటనే వెళ్లిపోవడంతో ప్రయాణికుల బాధలు వర్ణణాతీతం. ప్రయాణికులు బస్టాండ్‌లో నుంచి బయటికి వచ్చే లోపే బస్సు వెళ్లిపోతుంది. వేసవి కాలంలో తాగునీరు లేక చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చివరకు దుకాణంలో రూ.25లు వెచ్చించి వాటర్ బాటిల్ కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదే విధంగా బస్టాండ్‌లో నిలబడటానికి కూడా వసతులు లేక మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

**ఆధునికీకరణ జరిగేనా...?**

గత ప్రభుత్వం దోర్నాల ఆర్టీసీ బస్టాండ్ రూపురేఖలు మార్చేందుకు గత ప్రభుత్వం కృషి చేస్తామని చెప్పారు.



కానీ బస్టాండ్ పరిస్థితి మారలేదు. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో బస్టాండ్‌కు మర మ్మతులు చేపడుతారా? లేదా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తు త ప్రభుత్వం బస్టాండ్ ఆధునికీకరణ కోసం ప్రజా ప్రతి నిధులు, ఆర్టీసీ అధికారులునిధులు మంజూరు చేస్తే బస్టాండ్ ప్రాంగణంలోకి వర్షపు నీరు రాకుండా పక్కాగా డ్రైనేజీ, సీసీ రోడ్లు, ప్రయాణికుల సౌకర్యార్థం ఫర్నీచర్, నీటి వసతి, ఇప్పుడు ఉన్న రేకులను తొలగించి స్లాబు వేయడంతో పాటు బస్టాండ్ ముందు భాగంలో దుకాణాలు నిర్మించేందుకు ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# పోలీస్ నిఘాలో పుల్లలచెరువు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన పుల్లల చెరువులో వైఎస్ఆర్ విగ్రహం వద్ద పుల్లల చెరువు ఎస్సై సంపత్ కుమార్ బుధవారం ద్విచక్ర వాహనదారులను తనిఖీ నిర్వహించారు. ద్విచక్ర వాహనల రిజిస్ట్రేషన్ డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్స్, ఆర్‌సి లేని వాళ్ళకి చలనాలు విధించారు. నేరం జరిగే వరకు వేచి చూడకుండా, నేరం జరగక ముందే నేర నియంత్రణకు పటిష్ట చర్యలు చేపడితే జిల్లాను నేర రహిత జిల్లాగా మార్చడం సులభం అవుతుందని జిల్లా ఎస్పీ ఆదేశించారని పుల్లలచెరువు ఎస్సై సంపత్ కుమార్ తెలిపారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ ఆదేశాలపై మండల వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు విస్తృతంగా నిర్వహిస్తూ అంతేకాకుండా, జనవాస ప్రదేశాలలో బహిరంగంగా మద్యపానం చేసే వారిపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేస్తూ ఎక్కడికక్కడ కేసులు నమోదు చేస్తూ కొరడా జులిపించడానికి సిద్ధమయ్యారు పుల్లలచెరువు పోలీస్ యంత్రాంగం. మద్యం తాగి వాహనాలు నడపవద్దని చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. మద్యం తాగి వాహనాలు నడిపితే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్ష పడుతుందని వాహనదారులను ఎస్సై సంపత్ కుమార్



హెచ్చరించారు. వాహనదారులకు పలు సూచనలు చేశారు. వాహన చోదకులు ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ వాహనానికి సంబంధించిన పత్రాలు వారి వెంట ఉంచు కోవాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి అపరాధ రుసుము విధించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని వాహనదారులకు తెలిపారు. ఎస్సై వెంట సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం షాపు ఎత్తివేయాలని ధర్నా



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం లో ని ఓరుగంటి రెడ్డి వీధిలో నివాసాల మధ్య మద్యం షాపు ఏర్పాటును నిరసి స్తూ మహిళలు యువకులు చిన్న పిల్లలు ఆందోళనకు దిగారు. బుధవారం సాయంత్రం ఓరుగంటి రెడ్డి వీధిలో ని బాణం బీడీ ఫ్యాక్టరీ ఎదురు మద్యం షాపు ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ స్థానికులు ఆందోళనకు దిగారు. మద్యం షాపు ఎత్తివేయాలంటూ, స్పష్టమైన హామీ ఇవ్వా లంటూ పెద్ద ఎత్తున మహి ళలు పిల్లలు యువ కులు నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న వేటపాలెం స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో ఆందోళన చేస్తున్న యువతి యువ కుల తో మాట్లాడి సర్ది చెప్పే ప్రయత్నం చేశా రు. స్థానిక యువకులు ప్రభుత్వం నుం డి స్పష్టమైన హామీ ఇచ్చి మద్యం షాపుని ఎత్తివేస్తామని తేల్చి చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్ఐ వెంకటేశ్వర్లు పోలీసు ఉన్న తాధికారులతో, వేటపాలెం తహసిల్దారు శివ పార్వతి తదితరులతో మాట్లాడి ఆందో ళనకారులలో సర్ది చెప్పే ప్రయ త్నం చేశారు. మద్యం షాపును ఏర్పాటు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వాగులను పరిశీలించిన తహసీల్దార్, ఎస్ఐ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: వాయుగుండం కారణంగా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని వాగులు పరిస్థితి ఎలా ఉందో తాసిల్దార్ ఎల్.లక్ష్మీనారా యణ, ఎస్సై వై.నాగరాజు బుధవారం పరిశీలించారు. భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు వంకలు, పొంగి ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లు తలెత్తకుండా ముందస్తు చర్యగా తాసిల్దార్, ఎస్సైలు తమ సిబ్బందితో మండలంలోని అద్దంకి-దర్శి మార్గంలో ఉన్న చిలకలేరు వాగును, మారెళ్ళ జమ్ములమడక గ్రామాల మధ్య ఉన్న ఈదర వాగును, ఈదర-వినుకొండ గ్రామాల మధ్య ఉన్న ఈదర వాగును తమ సిబ్బందితో పరిశీలించారు. ఆ వాగుల వద్ద విఆర్ఓ లను నియమిం చినట్లు తాసిల్దార్ తెలిపారు. మరో రెండు రోజులు మండలంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న



ందు వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పాత మిద్దె లు, భవనాలు, చెట్లు కరెంటు తీగలు కింద ఉండకుండా జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. మీ గ్రామాల్లో ఏమైనా ప్రమాదకరమైన సంఘటనలు జరిగితే టోల్ ఫ్రీ నంబర్ 1077కు వెంటనే సమాచారం తెలియజేయాలని తాసిల్దార్ తెలిపారు.

# టపాసుల దుకాణాలకు కొత్త రూల్స్ ఇవి తప్పనిసరి

బాపట్ల, మేజర్‌న్యూస్: దీపావళి బాణసంచా విక్రయిం చేందుకు తాత్కాలిక దుకాణములు ఏర్పాటుకు బుధ వారం జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖార్ జైన్ తన చాంబర్ లో రెవిన్యూ, పోలీస్, మునిసిపల్, అగ్నిమాపక, పంచా యితీ అధికారులు తో సమావేశము నిర్వహించారు. దీపావళి పండుగకు జిల్లా లోని బాణసంచా విక్రయిం చేందుకు ఆసక్తి గల వ్యాపారులు తాత్కాలిక క్రాకర్స్ లైసెన్స్ కొరకు తేది: 20.10.2024 నుండి తేది: 25.10.2024 లోపు మీ సేవ కేంద్రములు/ గ్రామ %డ% వార్డు సచివాలయము కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసు కోవలెను. తదుపరి వచ్చు దరఖాస్తులు స్వీకరించబడవు. దరఖాస్తు (మీ సేవ కేంద్రములలో/ గ్రామ, వార్డు సచి వాలయము కేంద్రాలలో) చిరునామా ప్రూఫ్ నకలు, ఆధార్ నకలు,మూడు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, జనన



ధృవీకరణ పత్రము (18 సం.ల లోపు వారికి అనుమతి ఇవ్వబడదు.),అఫిడవిట్ (రూ.10/- స్టాంప్ పేపరు పై నోటరీ చేయించవలెను), దరఖాస్తు చేసేటప్పుడు ఈ క్రింది తెలిపిన డిపార్ట్ మెంటు వారుల నుండి నో అబ్జె క్షన్ సర్టిఫికెట్ తీసుకోనవలెను. వాణిజ్య శాఖ, పోలీస్ శాఖ, అగ్నిమాపక శాఖ, పంచాయితీ/ మునిసిపాలిటి శాఖ, బహిరంగ ప్రదేశాలు/పాటశాల లో పెట్టిన యెడల సంబంధిత అధికారులు/స్థల యజమానులు యొక్క ఎన్ ఓ సి పై తెలిపిన పత్ర ములు దరఖాస్తుతో పాటు జతపరచాలి. చీరాల/బాపట్ల రేపల్లె అద్దంకి మునిసిపల్ కమీషనర్ లు /తహశీల్దార్లు/ పోలీస్ ఇన్ స్పెక్టర్స్ వ్యక్తిగత పర్యవేక్షణ చేసి దీపావళి సామగ్రి విక్రయిం చుటకు అనువైన ప్రాంతాలను గుర్తించాలి. సంబంధిత అధికారులు గుర్తించిన ప్రదేశా లలో తప్ప, ఏ ఇతర ప్రాంతాలలో కానీ రద్దీగా ఉండే ప్రదేశాలలో, జనవాసాల మధ్య కానీ దీపావళి సామగ్రి విక్రయిం చడానికి అనుమతి మంజూరు చేయబడదు. తేది: 29.10.2024 నుండి 31.10.2024 (3 రోజులు మాత్రమె) వరకు బాణ సంచా సామగ్రి అమ్మ కాలు జరుపవలెను, తేది: 31.10. 2024 న సాయంత్రము 7.00 గంటలకు స్టాల్స్ ఖాళీ చేయించవలెను.దీపావళి పండుగ సందర్భముగా ఎటు వంటి ప్రమాదములు జరుగకుండా అగ్ని మాపక/ రెవి న్యూ/పోలీస్/ మునిసి పల్/ పంచాయితీ తదితర శాఖల అధికారులు స్వయ ముగా పర్యవేక్షించి ఎక్స్ప్లోజివ్ యా క్ట్ 2008 లోని రూల్ నం 84 లోని సబ్ రూల్స్ 1 నుండి 6 వరకు ఉన్న నియ మాలు ప్రకారం ముందు జాగ్రత్తలు తీసుకోవలేనని నిర్ణయించడబడినది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారి ఆదేశములు మేరకు గ్రీన్ క్రాకెర్స్ మాత్ర మే విక్రయిం చాలి.దీపావళి బాణసంచా అక్రమ ముగా తయారు చేయుట, నిల్వలు చేయుట ప్రమాదక రము చట్టరీత్యా నేరము, జిల్లాలో ఎవరి అను మతి లేకుండా తయారు చేయుచున్నా, నిల్వలు ఉంచి నా అమ్మకం చేసినా రెవిన్యూ, పోలీస్, ఫైర్ వారికి తెలపాలని కోరారు.